# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 279

బుధవారం,
ఆగస్టు 14, 2024

పేజీలు: 10
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




గురుకులాలను ప్రక్షాళన చేస్తాం...

## నిధులు సమకూరుస్తాం

- మంత్రులు, ఎమ్మెల్యేలు నెలకొకసారి రోజు గురుకులాల పర్యటన
- గురుకుల భవన నిర్మాణాలకు ఈ బడ్జెట్లో రూ.5 వేల కోట్లు
- గురుకుల భవన నిర్మాణాలను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం
- పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు తక్షణమే రూ. 50 లక్షలు మంజూరు
- గురుకుల విద్యార్థులకు మంచాలు బెడ్స్ ఉండాల్సిందే, ప్రతిపాదనలు పంపితే నిధులు ఇస్తాం.
- పెద్దాపూర్ లో విద్యార్థుల మృతి ప్రభుత్వాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది
- పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కుమారులను కోల్పోయి కంటతడి పెట్టిన తల్లిదండ్రులను ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

తరువాయి భాగం 12 లో

సానిటేషన్ పై

## శ్రద్ధ పెట్టండి

- స్వచ్ఛదనం- పచ్చదనంను నిరంతరం కొనసాగించండి
- విషజ్వరాలతో గతంలో ఊర్లకు ఊర్లే మంచాన పడ్డాయి
- ఇప్పుడుఅటువంటి పరిస్తితులు లేవు
- ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే



హైదరాబాద్ : గ్రామాల్లో పారిశుద్య నిర్వహణపై మరింత శ్రద్ద పెట్టాలని రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ

తరువాయి భాగం 12 లో

## బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయం

- పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు.
- తనను కలిసిన బాన్సువాడ నియోజకవర్గం పార్టీ శ్రేణులతో కేటీఆర్

తరువాయి భాగం 12 లో



## ప్రాధాన్యతను ఇవ్వండి

- హెచ్.ఆర్.ఆర్.ఆర్. భూసేకరణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వండి
- సెప్టెంబరు రెండో వారంలోగా ఆ ప్రక్రియ పూర్తి కావాలి
- ఉన్నతాధికారులకు సీఎస్ శాంతి కుమారి ఆదేశాలు

12 లో

## 2036 నాటికి 152.2 కోట్లకు చేరనున్న జనాభా

– 952కు మెరుగుపడనున్నలింగ నిష్పత్తి

న్యూఢిల్లీ ఆగస్టు 13 : భారత జనాభా 2036 నాటికి 152.2 కోట్లకు పెరుగనున్నది. అంతేకాదు మహిళల జనాభా శాతం కూడా కాస్త మెరుగుపడనున్నది. 2011లో 48.5 శాతం ఉండగా అది 48.8 శాతానికి పెరుగనున్నది. ఈ విషయాన్ని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ( MoSPI ) సోమవారం తెలిపింది.'విమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2023' నివేదిక 15 ఏళ్ల లోపు ఉన్న లింగ నిష్పత్తి తేడా చాలా వరకు తగ్గిపోనుందని పేర్కొంది. ఫెర్టిలిటీ రేట్ కూడా పడిపోయే అవకాశం ఉందని రిపోర్టు పేర్కొంది. కాగా 60 ఏళ్ల కన్నా ఎక్కువ ఉండేవారి జనాభా పెరుగనున్నట్లు రిపోర్టు తెలిపింది. 2036 నాటికి ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది మహిళలు ఉండనున్నారని ప్రొజెక్ట్ చేసింది.

హైదరాబాదులో కాగ్నిజెంట్ క్యాంపస్ కు

## నేడు శంకుస్థాపన...




హైదరాబాద్,ఆగస్టు13(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అమెరికా పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ కంపెనీ సీఈవో రవికుమార్ తో చర్చలు జరిపారు.

తరువాయి భాగం 12 లో



## ప్రజావాణికి మొత్తం 475 అర్జీలు

హైదరాబాద్, ఆగస్టు 13 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 60, సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 53, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 38, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 168 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## సిబిఐకి అప్పగించిన కలకత్తా హైకోర్టు

- మహిళా డాక్టర్ హత్య కేసు సిబిఐకి అప్పగించిన కలకత్తా హైకోర్టు
- ఆదిలోనే హత్య కేసు ఎందుకు దాఖలు చేయలేదని ప్రభుత్వానికి ప్రశ్న
- అసహజ మరణం కేసు ఎందుకు నమోదు చేశారని అడిగిన కోర్టు
- కేసు డైరీ సిబిఐకి అప్పగించాలని కోల్‌కతా పోలీసులకు ఆదేశం




కోల్‌కతా

ఒక మహిళా డాక్టర్‌పై హత్యాచారం కేసు దర్యాప్తును సిబిఐకి బదలాయించాలని కలకత్తా హైకోర్టు మంగళవారం ఆదేశించింది. కేసు డైరీని వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థకు అందజేయాలని, అన్ని ఇతర పత్రాలను బుధవారం ఉదయం 10 గంటలకల్లా అప్పగించాలని కోల్‌కతా పోలీసులను కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిసెమినార్ హాల్ లోపల హత్యాచారానికి గురైన పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేహం శుక్రవారం ఉదయం కనిపించింది. ఈ సందర్భంగా ఒక పౌర వాలంటీర్‌ను శనివారం అరెస్టు చేశారు. సమ్మె విరమించుకోవాలని ఆందోళనకారులైన వైద్యులకుహైకోర్టు విజప్తి చేసింది. వారిది 'పవిత్రమైన బాధ్యత' అని కోర్టు తెలిపింది.కాగా, ఆదిలోనే హత్య కేసు ఎందుకు దాఖలు చేయలేదని, అసహజ మరణం కేసు ఎందుకు నమోదు చేశారని హైకోర్టు ప్రశ్నించింది. హత్యపై వెంటనే ఫిర్యాదు ఏదీ రానందున అసహజ మరణం కేసు నమోదు చేసినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది చెప్పినప్పుడు ప్రధాన న్యాయమూర్తి టిఎస్ శివజ్ఞానం ఆయనకు ఆ ప్రశ్న వేశారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేశం రోడ్డు పక్కన దొరకలేదని ప్రధాన న్యాయమూర్తి సారథ్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ గాని, ప్రిన్సిపాల్ గాని ఫిర్యాదు దాఖలు చేసి ఉండవలసిందని బెంచ్ అన్నది. న్యాయమూర్తి హిరణ్మయ్ భట్టాచార్య కూడా బెంచ్‌లో ఉన్నారు. ఈ కేసులో కోర్టు పర్యవేక్షిత దర్యాప్తు కోరుతూ పిజి ట్రైనీ తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు.కేసుపై సిబిఐ దర్యాప్తు కోరుతూ పలు ఇతర పిల్‌లు కూడా దాఖలయ్యాయి. పిటిషన్లను బెంచ్ విచారిస్తూ, దర్యాప్తులో 'ఏదో లోటు ఉన్నట్లు కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించింది. అప్పటి వైద్య కళాశాల ప్రిన్సిపాల సందీప్ ఘోష్ వ్మాలాన్ని నమోదు చేశారా అని బెంచ్ ప్రశ్నించగా లేదని ప్రభుత్వ న్యాయవాది సమాధానం ఇచ్చారు. రాజీనామా చేసిన ఆర్‌జి కర్ ఆసుపత్రి ప్రిన్సిపాల్‌ను గంటల వ్యవధిలోనే కలకత్తా జాతీయ వైద్య కళాశాల, ఆసుపత్రి ప్రిన్సిపాల్‌గా ఎలా తిరిగి నియమించారని బెంచ్ ప్రశ్నిస్తూ, రాజీనామా పత్రాన్ని, ఆతరువాతి నియామక పత్రాన్ని సమర్పించాలని ఆయన న్యాయవాదిని కోరింది. ఘోష్‌ను మధ్యాహ్నం 3 లోగా దీర్ఘకాల సెలవుపై వెళ్లవలసిందని ఆయనను కోరవలసిందని, లేనిచో తామే తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఆయన న్యాయవాదితో హైకోర్టు చెప్పింది.హత్య అత్యంత కిరాతకమని, వైద్యులు, ఇంటర్న్‌లు తమ ఆవేదనను వ్యక్తం చేయడం సమర్థనీయమేనని కూడా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు, ఇంటర్న్‌లు ఆ ఘటనకు నిరసన వ్యక్తంచేస్తూ, ఆసుపత్రి సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని కోరుతూ మంగళవారం తమ సమ్మె కొనసాగించారు. సమ్మె చేస్తున్న డాక్టర్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని హైకోర్టు సూచించింది.

ఇది ఇలా ఉండగా, కోల్‌కతా పోలీసులు ఈ కేసులో పారదర్శకంగా దర్యాప్తు సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. పిటిషనర్ల న్యాయవాదులు కొందరు ఆరోపించినట్లుగా సాక్షాధారాలు ధ్వంసం కాకుండా ఎలా చూడగలరని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించగా, కోల్‌కతా పోలీస్ అదనపు కమిషనర్ (ఐ) పర్యవేక్షణలో డిసిపి ర్యాంక్ అధికారి ఒకరు దర్యాప్తునకు సారథ్యం వహిస్తున్నారని ప్రభుత్వ న్యాయవాది సమాధానం ఇచ్చారు. బెంచ్ ఆదేశం మేరకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేసు డైరీని మధ్యాహ్నం ఒంటి గంటకు సమర్పించింది.

## గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలి - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 13: గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టరు జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు బాగా కష్టపడ్డారని తెలిపారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15వ తేదీన సన్మానిస్తామని చెప్పారు. గతంతో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని,కానీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మండలాల వారిగా రివ్యూలు చేసి సమగ్ర నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం - పచ్చదనం' డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. పారిశుధ్య లోపాలపై పత్రికల్లో వార్తలు వస్తే సరిదిద్దాలని అన్నారు.సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని అన్నారు.జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చాలని అన్నారు.మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. మెదక్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డి శ్రీనివాసరావు జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం - పచ్చదనం' డ్రైవ్ కొనసాగిస్తామన్నారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారిస్తామన్నారు.జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని జిల్లా అధికారులకు సూచించారు.మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని అధికారులకు సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని మంత్రి గారికి జిల్లా అదనపు కలెక్టర్ వివరించారు.

## తొందరగా రైల్వే గేట్ అందుబాటులోకి తీసుకురాండి గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కోర్విచేడ్ రైల్వే గేట్ మూసి వేయడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి,





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 14బషీరాబాద్ మండల్ కోర్విచేడ్ రైల్వే గేట్ దాదాపు 8 10 రోజుల నుండి వర్క్ జరగడంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు కోర్విచేడ్ గేటు నుండి బషీరాబాద్ తాండూర్ ఎటు వెళ్లాలన్న మెన్ ఒకే దారి ఉండడంతో కోర్విచేడ్ గ్రామస్తులు స్కూల్ పిల్లలు స్కూల్ కి వెళ్ళలేక పోతున్నారు గ్రామ ప్రజలకు జ్వరం వచ్చిన డెలివరీ కేసులు ఉన్న ఊరు నుండి వెళ్లడానికి దారి లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు రెండు రోజుల్లో గేటు తెరవడానికి అందుబాటులోకి తేవాలని యూత్ ప్రభంజనం సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్మరియు గ్రామ ప్రజలు రైల్వే అధికారులకు రాతపూర్వకంగా లెటర్ ఇచ్చి కోరడం జరిగింది రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో మీకు గేటు అందుబాటులోన వాకరిస్తామని ఆమిఇచ్చారుఈకార్యక్రమంలో టీ తుల్జారాం అశోక్ బసప్ప టీ పరుశురాం నక్క మొగులప్ప డి నర్సప్ప పాండు రాజు మదు అసిఫ్ మైబుబ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మనోజ్ నియామకం?



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 13:కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందిన యువ నాయకులు మనోజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. గత చైర్మన్ పిట్లం మండల కేంద్రం నికి చెందిన వాసరిఅనసూయ పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్గా నియామకం అయ్యారు. ఆమె పదవి కాలం అయిపోవడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానం ఖాళీగా ఉంది. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో 3 మండలాలు ఉండడంతో ఈసారి నిజం సాగర్ మండలలోని నాయకులకు ఇవ్వాలని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును కోరినట్లు సమాచారం ..నిజం సాగర్ మండలం లోని నాయకునికే మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించడానికి తోట లక్ష్మీకాంతారావు మొగ్గు చూపుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.. పిటÉం మండల కేంద్రానికి చెందిన నాయకుడు ఒకరు మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించాలని స్థానిక ఎమ్మెల్యేను కోరినట్లు సమాచారం.. స్థానిక ఎమ్మెల్యే మనసులో నిజాంసాగర్ మండలానికి చెందిన నాయకునికి చైర్మన్గా నియమించడానికి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పిట్లం మండలంలోని నాయకునికి వైస్ చైర్మన్ గా నియమించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. పిటÉంమార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందో వేచి చూడాలి మరి.

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

### -కమీషనర్ కు భజరంగ్ దళ్ కార్యకర్తల వినతి పత్రం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జంక్షన్ లలో భాగంగా హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుట్ల భజరంగ్ దళ్ కార్యకర్తలు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి కల్లూరు రోడ్డు జంక్షన్ (చౌరస్తా) సిగ్నల్ వద్ద శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అదే చౌరస్తా దగ్గరలోనే శివాజీ నగర్ ఉంది కాబట్టి కల్లూరు రోడ్డు జంక్షన్ కు శివాజీ చౌక్ గా నామకరణం చేయాలని కోరుట్ల హిందూ బంధవులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అబ్దుల్ మజీద్ మృతి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : కోరుట్ల పట్టణంలోని నిజాంపురకు చెందిన ప్రముఖ ప్లంబర్ అబ్దుల్ మజీద్ అకాల మరణం వల్ల కాలనీవాసులు, స్నేహితులు కన్నీటిపర్యంతం అయ్యారు. అబ్దుల్ మజీద్అందరితో స్నేహ పూర్వకంగా ఉంటూ ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడు. కుటుంబ సభ్యులు, మిత్రులు, కాలని వాసులు అబ్దుల్ మజీద్ మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. అబ్దుల్ మజీద్ కుటుంబ సభ్యులను స్థానిక 27,వ వార్డు కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్, జమే మస్జీద్ కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తాండూరు మున్సిపల్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన ప్రజలు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 14నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలు & మున్సిపల్ పరిధిలో నుంచి వివిధ సమస్యల పై వచ్చిన స్థానిక ప్రజల సమస్యల అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం - తాండూర్....

## నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో మెడికోల నిరసన.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):కోల్కత్తా లో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా సోమవారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్లు మెడికొలు ప్రవ్వొత్తుల తో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యత డాక్టర్ ని హత్య చేసిన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మొక్కజొన్న సాగుపై కమిషనర్ తో వీడియో కాన్ఫరెన్స్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల పులిజాల గ్రామ రైతువేదికలో మంగళవారం కమిషనర్ ఆఫ్ అగ్రిల్చరల్ వారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న లో వివిధ రకాల వాటి ఉత్పతి మరియు వివిధ రకాల నెలలో అనువైన రకాల గురించి వాటి చీడ పీడలు నివారణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి రైతులకు సూచించారు. అదేవిధంగా సస్య రక్షణ మందుల వాడకంలో జాగర్తలు వాటి అవశేషాలు వలన కలిగే దుస్పర్భవలూ వాటి గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి ఏం. చంద్రశేఖర్ మండల వ్యవసాయ అధికారి కె. కృష్ణయ్య ,అన్ని అగ్రికల్చర్ ఏ ఈ ఓ లు మరియు గ్రామ రైతులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ మర్పడగా స్కూల్ ఆవరణలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

### -మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలిఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ మర్పడగా విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి గుడ్ టచ్, బాడ్ టచ్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. కమిషనర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన మరియు ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే అలాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బైరయ్య, మరియు అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన

### -ఆర్.ఎం.పి డాక్టర్ చికిత్స కై ఎల్ఓసి అందజేత



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13: నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూరు గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ గంగాధర్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ఆర్ఎంపీ డాక్టర్ గంగాధర్ ను హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కార్యకర్తలు గ్రామస్తుల ద్వారా, ఆర్.ఎం.పి. డాక్టర్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద 75 వేల ఎల్ .ఓ. సి . బాధిత ఆర్.ఎం.పి డాక్టర్ గంగాధర్ కుటుంబ సభ్యులకు, కమ్మర్ పల్లి మండల, ఉప్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు ఈ సందర్భంగా ఎల్ వో సి. అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, బాధిత ఆర్.ఎం.పీ.డాక్టర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపకరణాలు దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్నిస్తాయి.

### -జిల్లా విద్యాధికారి గోవిందరాజు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షా అభియాన్, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(ఆలింకో) సంయుక్తాధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్ల లకు ఉచిత పరికరాల అందజేత కోసం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇలాంటి శిబిరాల ద్వారా విద్యార్థులకు అందించే ఉపకరణాలు దివ్యాంగుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతాయాని డీఈఓ గోవిందరాజు అన్నారు. అనంతరం జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ వెంకటయ్య మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు విద్యలో రాణించడానికి ఉపకరణాలు ఎంతో ఉపయోగపడు తాయని, ఈ క్యాంపులో ఎవరికి ఎలాంటి పరికరాలు అవసరమో గుర్తించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 18 ఏళ్ల లోపు 102 మంది దివ్యాంగులకు దాదాపు 12 లక్షల విలువ చేసే చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిల్ మొదలైన 233 ఉపకరణాలు కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(ఆలింకో) నుంచి వచ్చిన తర్వాత అర్హులకు మరో ప్రత్యేక సమావేశం నిర్వహించి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వరుణ్, అవినాష్, మోహన్, ఐఈఆర్పిలు , దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాజుల గంప వారిని ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 13:కొమురవెల్లి జాతరలో గంప నెత్తిన పెట్టుకొని భక్తులకు ఎన్నో ఏళ్ల నుండి గాజులను అమ్మే తమను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని గాజుల గంప సంఘ మహిళా నాయకులు కోరారు. మంగళవారం గాజుల వ్యాపారం చేసుకునే మహిళలు కార్యావర్గాన్ని ఏర్పాటు చేసుకోగ అధ్యక్షురాలిగా కావేటి కనకవ్వ, ఉపాధ్యక్షురాలిగా చేను మౌనిక, ప్రధాన కార్యదర్శిగా కావేటి భాగ్య, కోశాధికారి గా మద్దెబోయిన సంతోష, కార్యదర్శి గా గుంటిపల్లి రాజేశ్వరి, సలహాదారుగా తుపాకుల భాగ్యలక్ష్మి, సభ్యులుగా కోనేటి మానేవ్వ, కళావతి, బాలవ్వ, లలిత, కృష్ణవేణి, ఇంద్ర, జ్యోత్స్న, మాధవి, కవిత తదితరులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంచారా జాతికి చెందిన తాము జాతర సమయంలో మాత్రమే పని ఉంటుందని మిగిలిన కాలం లో జీవనోపాధి లేక ఇల్లు గడువదని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మృతి చెందిన విద్యార్థులకు నష్టపరిహారం ప్రకటించిన డిప్యూటీ సిఎంకు దన్యవాదాలు

– ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : పెద్దపూర్ గురుకులంలో మృతి చెందిన విద్యార్థులు గణదిత్య, అనురుద్ ల కుటుంబాలకు తలా ఐదు లక్షల నష్టపరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపూర్ గురుకులంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలపై స్పందించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగంతో గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం మరియు ఉద్యోగాలతో పాటు గురుకులంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నమని, ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. భాదితులకు తొందరలో నష్ట పరిహారం, ఉద్యోగం అందించాలని పేట భాస్కర్ తో పాటు నాయకులు అల్లూరి మహిందర్ రెడ్డి, కొంతం రాజం, అన్నం అనిల్, ఎలిశేట్టి గంగారెడ్డి, పసుల కృష్ణప్రసాద్, ఇట్యాల రాజేందర్, గౌరుమంతుల ప్రవీణ్, శనిగారపు రాజేష్ లు కోరారు.

## ప్రభుత్వ ఉన్నతపారశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బ్లేజర్ సుట్స్ వితరణ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు, కేసి డయాగ్నస్టిక్ వ్యవస్థాపకులు రావి కంటి చాందిని, కృష్ణ చైతన్య లు 50 వేల రూపాయల విలువగల ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ తెలిపారు. ఏకరూప దుస్తులు అందించడమే కాకుండా, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసిస్తు విద్యలోప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బ్లేజర్ సుట్స్ అందజేశారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు, బ్లేజర్ సుట్స్ అందజేసిన కేసి డయాగ్నస్టిక్ వ్యవస్థాపకులు రవి కంటి చాందిని, కృష్ణ చైతన్య లకు, విద్యార్థిని, విద్యార్థుల, గ్రామస్తుల, ఉపాధ్యాయుల బృందం తరపున సుంకెట్ ప్రభుత్వఉన్నతశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంధ్రయ్యా, సిఆర్పిలు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ పార్క్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13: కామారెడ్డి పరిధిలోని సిరిసిల్ల రోడ్లో గల ఉన్న రాజీవ్ పార్క్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా, మాట్లాడుతూ, పార్క్ నిర్మాణం ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు పార్కులో వచ్చే పర్యాటకులకు పట్టణవాసులకు ఆహ్లాదకరంగా మంచి వాతావరణన్ని కలిపియాలని కోరారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు...

## సీఈఐఆర్ తో ఫోన్ ను బాధితురాలికి అప్పగించిన ఎస్ఐ నీరేష్




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 13:సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఓ బాధితురాలు ఫిర్యాదు చేయడం తో కొత్తగా వచ్చిన టెక్నాలజీ తో కనుగొని వారి సెల్ ఫోన్ ను బాధితురాలికి చేర్యాల ఎస్ఐ నీరేష్ ఇప్పించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన మంద అశ్విని గత సంవత్సరం పోగొట్టుకున్న తన సెల్ ఫోన్ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎంక్వయిరీ చేసి కనుగొన్న అనంతరం బాధితురాలికి ఫోన్ అప్పగించగా అశ్విని ఎస్ఐ నీరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించండి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 13:మండలంలోని పోతిరెడ్డిపల్లి నుంచి పెద్దరాజుపేట గ్రామం మీదుగా రోడ్డు పనులు చేయాలని కోరుతూ..బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు కలిసి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పనులతో పాటు తపాసుపల్లి రిజర్వేయర్ నుండి మాధవరెడ్డి డ్యామ్, బయ్యన్న చెరువును నింపాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారని తెలిపారు.సానుకూలంగా పనులు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గుగ్గిళ్ల యువకుడు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 13 :మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన రేవోజు లింగస్వామి-భారతి గార్ల చిన్న కుమారుడు రేవోజు అనిల్ కుమార్ నాలుగు ఉద్యోగాలు సాధించి, యువకులందరికి ఆదర్శంగా నిలిచాడు. మొదటగా రైల్వే లో ట్రాక్ మాన్ గా, రెండవ సారి సివిల్ కానిస్టేబుల్ గా, మూడవ సారి రైల్వే లో అసిస్టెంట్ స్టోర్ కీపర్ గా, నాల్గవ సారి గ్రూప్ 4 లో ఉద్యోగం సాధించడం తో గ్రామస్థులు, అతని మిత్రులు, పలువురు అభినందించడంతో, అనిల్ కుమార్ తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనిల్ కుమార్ హైదరాబాద్ లోని రైల్వే శాఖలో ఉద్యోగం నిర్వహిస్తూనే, గ్రూప్ వన్ కు ప్రిపేర్ అవుతున్నట్టు తెలిపారు.

## నేడు పిట్లం బంద్


–సహకరించాలని కోరిన హిందూ సంఘాలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 13బంగ్లాదేశ్ దేశంలో హిందూ మహిళలపై హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పిట్ల%శీ% మండల కేంద్రంలో బుధవారం నాడు బందు పాటించాలని హిందూ సంఘాల ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల ఆందోళన ముసుగులో హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బందుకు వ్యాపార సమస్యలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థలు బందుకు సహకరించి బందును విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## నేడు గణేష్ పల్లిలో విద్యుత్ సేవలు అంతరాయం

–మర్కుక్ మండల ఏఈ సుదీర్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 13, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో గల సబ్స్టేషన్ పరిధిలో ఉన్న గణేష్ పల్లి లో నేడు ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొత్త లైన్ ఏర్పాటుకు మరమ్మతులు జరుగుతాయని,కావున విద్యుత్ సేవలు నిలిచిపోతాయని మర్కుక్ మండల ఏఈ సుధీర్ అన్నారు.కావున గ్రామస్తులు,రైతులు,విద్యుత్ వినియోగదారులు,తమకు సహకరించగలరని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## నేరస్థుడికి కఠిన కారాగార జీవిత ఖైదు మరియు 80.000/ - రూపాయల జరిమాన.

–చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరు.

–నేర రహిత సమాజ ముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా సిబ్బంది శ్రమించాలి.

–జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 13: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిదిలో శివాయపల్లి గ్రామానికి చెందిన ఎంబరి సంగమేశ్ తాను హైదరాబాదులో కూలి పని చేసుకుని జీవిస్తున్నాడని తనకి ముగ్గురు చెల్లెళ్ళు ఉన్నారని వారికి పెళ్ళిళ్ళు అయ్యాయని మూడవ చెల్లె లక్ష్మిని 2005 లో పెళ్లి చేసినామని నాలుగు సంవత్సరాల క్రితం ఆమెకు ఆమె భర్తకు మనస్పర్ధలు వచ్చినందుకు ఆమె తన పిల్లలను తీసుకొని మా ఇంటి దగ్గరికి వచ్చి మా తల్లి వద్దనే శివాయపల్లిలో ఉంటూ జీవనోపాధి సాగించినది అని అందాద ఒక సంవత్సరం నుండి ఆమె మానసిక స్థితి సరిగా లేక మా ఇంటి నుండి తన బట్టలు కొన్ని తీసుకొని వెళ్లి మా గ్రామ శివారులో గల రైస్ మిల్ దగ్గర, ఎల్లమ్మ గుడి దగ్గర, ఉత్తుటూరు రోడ్డు పక్కన ఉన్న దర్గా దగ్గర మరియు అక్కడక్కడ అడుక్కుంటూ మేము ఎన్నిసార్లు ఇంటికి రమ్మని సముదాయించిన ఇంటికి రాకుండా అలాగే తిరిగేదని ఈరోజు తేదీ 21.6.2022 నాడు ఉదయం అందాల ఎనిమిదిన్నర గంటలకు నేను నా ఇంటి వద్ద ఉండగా మా గ్రామస్తులు నాకు ఫోన్ చేసి మన గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తిని చంపి పాతిపెట్టినట్టు ఉందని అట్టి శవం నీ చెల్లెలు లక్ష్మి లాగా కనిపిస్తున్నదని ఎవరో గుర్తులను వ్యక్తులు చంపి వేసి పాతిపెట్టినట్టు కనిపిస్తుంది వెంటనే రమ్మని తెలుపగా నేను అక్కడికి వెళ్లి చూడగా శవం యొక్క కుడి చేయి ఎడమ కాలు పూర్తిగా బయట కనిపిస్తుంది మరి కుడి చేతికి ఉన్న రాగి కడెం మరియు ఎరుపు దారంను బట్టి కొద్ది దూరంగా మోదుగు చెట్టు వద్ద సంచిలో కనిపించిన అందులో ఉన్న వస్తువులను చూడగా బట్టలలో పాటు మా చెల్లెలి ఆధార్ కార్డు కూడా కనిపించినది నా చెల్లెలు లక్ష్మీ ని చంపి పాతిపెట్టిన వ్యక్తులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి పెద్ద శంకరంపేట పోలీసు వారు కేసు నమోదు చేసి నేరస్థులను కోర్ట్ లో హాజరుపరాచగా నేరస్థుడు నేరాన్ని ఒప్పుకున్నందున గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి.పి లక్ష్మీ శారద గారు పూర్తి సాక్షాదారాలను పరిశీలించి. ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన నేరస్థుడు చెడి ముఖియా s/o రామదత్తా ముఖియా కి కఠిన కారాగార జీవిత ఖైదు మరియు 80.000/- రూపాయల జరిమానా విదించినారని అన్నారు.నిందితుని వివరాలు చెడి ముఖియా తండ్రి రామదత్తా ముఖియా వయస్సు 34 సంవత్సరాలు, వృత్తి. లేబర్ వర్క్, గ్రామం వర్డ్ నెం 09, లాల్గంజ్, సుపాల్ జిల్లా, బీహార్ రాష్ట్రం. కేసు విచారణ అధికారులు.షేక్ ఫజల్ అహ్మద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రి డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ మెదక్ & న్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీ. %వీ%.జార్జ్ సి.ఐ అల్లాదుర్గ్ ప్రస్తుత ఆఫీసర్ శ్రీమతి.రేణుకా రెడ్డి సి.ఐ అల్లాదుర్గ్ కోర్ట్ లైజనింగ్ మరియు కానిస్టేబుళ్లు. 1).శ్రీ.విఠల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్,2) జి. రవీందర్ గౌడ్ కోర్ట్ కానిస్టేబుల్.3) శ్రీ. వెటోబా కోర్ట్ కానిస్టేబుల్.కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా అభినందించారు.


## ఇందిరా మహిళా శక్తి పాడి పశువుల లబ్ధిదారులతో అవగాహన సదస్సు



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 13కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,చిగురుమామిడి మండలంలోని, రైతు వేదికలో చిగురుమామిడి మండలం పాడి పశువుల (ఇందిరా మహిళా శక్తి పాడిపశువుల) లబ్ధిదారులతో ఎంపీడీవోఖాజా మోహినోద్దీన్, వెటర్నరీ డాక్టర్స్ సాంబశివరావు , జిల్లా కార్యాలయ వెటర్నరీ డాక్టర్ రామకృష్ణ టి సెర్ప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పాడి పశువుల పాల దిగుబడి పెరగడానికి ఖచ్చితంగా వేరే రాష్ట్రం నుండి పశువులను కొనుగోలు చేయాలని, మంచి మేలు జాతి గల పశువు, త్రికోణాకారంగా ఉండేది, పాలనాడి ఎక్కువగా ఉండేది, బలిష్టంగా ఉండే పశువును ఎంపిక చేసుకోవాలని, అలాగే పశువు ఈనీన తర్వాత, అర గంటలోపు దూడకి పాలు పట్టించాలని, పచ్చగడ్డి, ఎండుగడ•, 70 & 30వేయాలని, పశువుల పాక శుభ్రంగా ఉంచుకొని అధిక దిగుబడులు సాధించాలని, పరిశుభ్రమైన నీరు పశువులకు పెట్టాలని, టీకాలు వేయించాలని తెలిపారు.ఎంపీడీవో ఖాజా మోహినోద్దీన్ మాట్లాడుతూ పశువుల పాకలకు సన్న, చిన్న కారు రైతులకు షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద 90,000 వెయిల రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తారని వారు తెలిపారు.అలాగే ఏపీ ఏం సంపత్ మాట్లాడుతూ SERP నుండి బ్యాంకు లింకేజి ద్వారా ఋణం , స్త్రీనిధి, ద్వారా ప్రతి పశువుకు 93,270/- రూపాయలు ఇచ్చి పశువుకు , లబ్ధిదారు అయినా సభ్యురాలికి ఇన్సూరెన్స్ సౌకర్యం 48 నెలలు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.అదేవిధంగా పెరటి కోళ్ల పెంపకం లబ్ధిదారులకు కోడి పిల్లలు 50 పిల్లలకు 12,500/- రూపాయలు 100 కోళ్లకు 23000/- రూపాయలు ఋణం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామనీ,తెలిపారు,సన్నా, చిన్నాకారు రైతులు, సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా జాతీయ జెండాను ఎగరవెయ్యాలి.

–పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టిన బిజెపి నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో మంగళవారం బిజెపి నేతలు జాతీయ జెండాలను పట్టుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాను పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా అయినా త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు, తాలూకాలోని యువజన సంఘాలు, ప్రజా సంఘాలు రాజకీయ ప్రముఖులు ప్రజలు తమ ఇళ్లపై త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలని అన్నారు.

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**–రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీలి**

–ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని 62 వాహనాలపై కేసులు నమోదులి

**–జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదులి**

**–పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల 62 కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సఖీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట వద్ద గల సఖీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కేంద్రంలోని స్టాఫ్ రూమ్, కౌన్సిలింగ్ రూమ్ ను ఆమె పరిశీలించారు. సఖి కేంద్రం మొదటి అంతస్తుల గల షీ టీం కార్యాలయాన్ని పరిశీలించి, షీ టీం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను అక్కడున్న కానిస్టేబుల్ ను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సఖి కేంద్రం మీటింగ్ హాల్ లో సిబ్బందితో మాట్లాడారు. కేంద్రానికి రెగ్యులర్ గా వచ్చే ఫిర్యాదులు – కేంద్రం ద్వారా చూపిన పరిష్కారాల గురించి అక్కడి నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల నివారణకు చేపడుతున్న చర్యల గురించి ఆమె ఆరా తీశారు. బాల్య వివాహాలను అరికట్టి, వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత రెండు నెలలుగా ఎన్ని ఫోక్సో కేసులు నమోదయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అలాగే లైంగిక వేధింపుల కేసుల వివరాలను పరిశీలించారు. కేంద్రానికి వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సఖి కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ హెల్ప్ లైన్ కు ఎన్ని కాల్స్ వస్తున్నాయని, వాటికి చూపిన పరిష్కారం ఏమిటని ప్రశ్నించారు. హెల్ప్ లైన్ కు వచ్చే కాల్స్ ఫిర్యాదులపై అలసత్వం చూపవద్దని తెలిపారు. సఖి, చైల్డ్ ప్రొటెక్షన్ హెల్ప్ లైన్ కు సంబంధించిన జూలై నెల ఫైల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సుభాష్ రోడ్ లో గల బాల సదనాన్ని కలెక్టర్ సందర్శించారు. బాలసదనంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారని ? పాఠశాలకు ఎలా పంపిస్తున్నారనీ అడిగి తెలుసుకున్నారు. సదనంలోని చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. రోజూ ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తారని? నిద్ర లేచిన వెంటనే ఏం వ్యాయామం చేస్తారని? చిన్నారులను అడిగి వారితో కొన్ని ఆసనాలను వేయించారు. అరుణ్ అనే బాలుడితో ఓ పద్యం చదివించారు. ఊరూ పల్లెటూరు అనే పాటకు, డిజె టిల్లు అనే పాటకు చిన్నారులు చేసిన డాన్స్ ను కలెక్టర్ తిలకించారు. డాన్స్ చేసిన చిన్నారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం నాటి మెనూ ను అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం ఏ ఏ స్నాక్స్ ఇస్తారని అడిగారు. సదనం లోని చిన్నారులకు కరాటే లో శిక్షణ ఇప్పించాలని నిర్వాహకులకు సూచించారు. చివరగా బాలసదనం చిన్నారులతో కలిసి కలెక్టర్ ఫోటో దిగి చిన్నారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ల్డి డబ్ల్యు ఓ జయ బాయి, సఖి కేంద్రం నిర్వాహకురాలు క్రాంతి రేఖ, బాలసదనం నిర్వాహకురాలు కవిత పాల్గొన్నారు.

# నేరుపయోగంగవున ప్రభుత్వ భవనాలను వాడుకలోకి వచ్చే విధంగా చూడాలి. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.లిమక్తల్ నియోజకవర్గ కేంద్రంలో పలు ప్రభుత్వం కార్యాలయాలను పరిశీలించి, వాటికి కావాల్సిన సదుపాయాలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి . గత కొన్ని సంవత్సరాల నుండి ఈ నాటి వరకు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పరిశీలించి, అవసరమైన ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకొనేలా ఏర్పాట్లు చేయడానికి సిద్ధం చెయ్యాలని అన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాలలో ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండ చూడాలన్నారు.

# అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన చెట్టిపెల్లి ఓం ప్రకాష్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : జగిత్యాల పట్టణంలోని అపెక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిలివేరి శంకర్ కు అత్యవసర చికిత్స నిమిత్తం బి నెగటివ్ ప్లేట్లెట్స్ అవసరం కాగా, పేషెంట్ స్నేహితులు పరమేష్, రావు, దాసరి శేఖర్ లు డోనార్ కోసం ప్రయత్నిస్తుండగా కోరుట్ల పట్టణానికి చెందిన చెట్టిపెల్లి ఓం ప్రకాష్ తానే స్వయంగా వారికి ఫోన్ ద్వారా సంప్రదించి, బ్లడ్ బ్యాంకుకు వెళ్ళి ప్లేట్లెట్స్ దానం చేశారు. అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన చెట్టిపెల్లి ఓం ప్రకాష్ ను పేషెంట్ కుటుంబ సభ్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్నేహితులు, భీమారం గ్రామస్తులు అభినందించారు.

# బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ,



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14 పరిగి పట్టణ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిగి పట్టణ బంద్. మరియు హిందూ ఐక్య ర్యాలీలో పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జి శ్రీ మారుతి కిరణ బూనేటి ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు యువకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది...

# హైదరాబాద్ కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14 సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు వెలువరించిన సందర్భంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ లో జరిగే విజయోత్సవ ర్యాలీ కి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి బయలుదేరిన పరిగి నియోజకవర్గం గుండాల్ దోమ మండలలు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దోమ మండల ఇంచార్జీ యస్ వెంకట్ గ్రామ అధ్యక్షులు కె శ్రీనివాస్ దేవీఎంపీ బాబు పి శ్రీనివాస్ డి వెంకటయ్య డి మైసప్ప డి ధస్తయ్య డి వెంకట్ s చెన్నయ్య సి దస్తయ్య కిష్టపర్ టీ దస్తయ్య తదితరులు జై మాదిగ జైజై మాదిగ...

# విద్యార్థులకు సకాలంలో దుస్తులు అందించాలి.

**–అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. విద్యార్థులకు సరిపడా కొలతలు గల దుస్తులను సకాలంలో అందించాలని జిల్లా ఆదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ తెలిపారు. సోమవారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో విద్యార్థుల యూనిఫామ్ దుస్తులు కుట్టే కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడిచినందున ఇంకా అవసరమైన దుస్తులను అందించే విధంగా కుట్టుమిషన్ కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు......

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 'రెడ్ డే' సెలబ్రేషన్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : కోరుట్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మంగళవారం 'రెడ్ డే' సెలబ్రేషన్ నిర్వహించారు. నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు రెడ్ కలర్ డ్రెస్సులో ఆకట్టుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులు సైతం రెడ్ కలర్ వస్త్రధారణలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రెడ్ డే యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ, పిల్లలకు నైపుణ్యాన్ని పెంపొందించడానికి, సృజనాత్మకతను మెరుగుపరచుకోవడానికి ఏ విధంగా దోహద పడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి టీఆర్ఎస్ నాయకులు జగత్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14 దోమ మండల్ గుండాల గ్రామానికి చెందిన చిన్నమల్లి లక్ష్మప్ప మరణ వార్త తెలుసుకున్న గ్రామ పెద్దలు డి. జగత్ రెడ్డి టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బోయిన్ బాలరాజ్ మానవత్వంతో అంత్యక్రియలకు తన వంతు సాయంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు, తోగాపురం చిన్న యాదయ్య, బోయిన శ్రీనివాస్,చాకలి యాదయ్య, తెరాస కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# దుర్గ దేవాలయంలో సామూహిక మంగళగౌరి వ్రతాలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13 : శ్రావణమాస అభిషేక మహోత్సవంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని దుర్గదేవాలయంలో మంగళవారం అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదికనిర్వహణలో మంగళవారం సామూహిక మంగళ గౌరీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దుర్గ అమ్మవారికి పల పంచామృతాభిషేకం కుంకుమార్చన జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పెండెం గణేష్, గుడ్ల శ్రీనివాస్, జంబర్తి, రమేష్ మహిళలు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మండలం, పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ "" బట్టి విక్రమార్క "".

**–చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించి, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని హామీ..**



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి బీఆగస్ట్ 13బీ మెట్ పల్లి మండలం, పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మధ్యాహ్నం 1 గంట సమయంలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో పరిశీలించారు తెలంగాణా గవర్నమెంట్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క.... కొత్తగా కట్టిన భవనంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మీటింగ్ పెట్టి విద్యార్థుల సాధకాభాధకాలను అడిగి మరి తెలుసుకున్నారు,గడిచిన నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు పాము కాటుతో చనిపోవడం చాలా భాధకరం అన్నారు, చనిపోయిన విద్యార్థుల తల్లితండ్రులకు 5 లక్షల నష్ట పరిహారం ఇస్తాం అని హామీ ఇచ్చారు, మరియు విద్యార్థులకు బెడ్లు, తరగతి గదిలో కూర్చొని పాఠాలు వినడానికి తగిన సదుపాయాలు చేస్తాం అని హామీ ఇచ్చారు, ఇప్పుడు వచ్చింది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలు ఎలాంటి బాధలు పడకుండా చూసుకునే బాధ్యత తమ మీద ఉందని చెప్పుకోచ్చారు.... కార్యక్రమంలో రాజకీయ నాయకులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును, స్టాళ్ల ప్రదర్శన ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తా రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేయడానికి ఆగస్టు 14 లోపు ప్రతిపాదనలు పంపాల న్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, ఆర్డీవో రంగనాథ్ రావు, డి.ఎస్.పి నాగేశ్వరరావు, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్కులో ఆట వస్తువులను వినియోగంలోకి తీసుకురావాలి

**–జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13: పార్కులో ఆట వస్తువులు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కును మంగళవారం ఆయన సందర్శించారు. పార్కులో చెడిపోయిన ఆట వస్తువులను పరిశీలించారు. వాటి స్థానంలో కొత్తగా ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. నడక దారిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పార్కులో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పార్కును అహ్లాదకర వాతావరణంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గణపతి సహస్ర నామ పారాయణ పుస్తక ఆవిష్కరణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,12: శ్రావణ మంగళవారం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్, శ్రీ సంకల్ప విఘ్నేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ ఆద్వర్యంలో మంగళవారం స్వామి వారికి పంచామృత అభిషేకం, హోమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ గణపతి సహస్ర నామ పారాయణ పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రచురణ దాత అందే కృష్ణ హరి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కొత్త సుధీర్, కోటగిరి చంద్రపాల్, కమటాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పక్కన వ్యర్థ పదార్థాలు పడేసే వ్యక్తులకు జరిమానాలు విధించాలి

**–కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13: జాతీయ రహదారి పక్కన చెత్త కుప్పలు పోసిన వారిని గుర్తించి జరిమానా విధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. కామారెడ్డి మండలం రామేశ్వర్ పల్లి శివారులో డంపింగ్ యార్డ్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. పట్టణంలోని చెత్తాచెదారాన్ని ఇక్కడికి తీసుకువచ్చి వేస్తారని మున్సిపల్ కమిషనర్ సుజాత కలెక్టర్ కు తెలిపారు. 16 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఉందని చెప్పారు. ఇక్కడ వేసిన చెత్తతో కంపోస్టు ఎరువులు తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. 44 నెంబర్ జాతీయ రహదారి పక్కన ఫంక్షన్ హాల్స్ కు సంబంధించిన వ్యక్తులు వ్యర్థపదార్థాలను పడేయడం వల్ల దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు. వ్యర్థ పదార్థాలు జాతీయ రహదారి పక్కన పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులకు సూచించారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నల్ల బ్యాడ్జీలతో నిరసన.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 13:మెదక్ జిల్లా రామాయం పేట మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట, సోమవారం రాష్ట్ర సర్వ శిక్ష జేఏసీ పిలుపు మేరకు సర్వ శిక్ష అభియాన్ లో మరణించిన ఉద్యోగులకు నివాళులర్పించి, నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను భద్రత లేనందున తక్కువ వేతనంతో పాటు పని ఒత్తిడి పెరిగి కుటుంబ భారాన్ని మోయలేక మానసికంగా ఆందోళనకు గురవుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలలో చాలామంది మరణించడం జరిగిందని, ఈ విషయంలో ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగస్తులకు బేసిక్ పే ఇవ్వాలని,తక్షణమే మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వపరంగా ఉద్యోగులకు హెల్త్ కార్డులు మానవత దృక్పథంతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ఎడల తాము దశలవారీగా సమ్మెకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు రాజు కనకరాజు, సంతోష్, శ్రీకాంత్, రజిత, వినోద, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలి

**–రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దినసరి సీతక్క.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13): గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టరు జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు బాగా కష్టపడ్డారని తెలిపారు.మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15వ తేదీన సన్మానిస్తామని చెప్పారు. గతంతో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని,కానీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మండలాల వారిగా రివ్యూలు చేసి సమగ్ర నివేదికలు ఇవ్వాలని సూచించారు.ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం – పచ్చదనం' డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. పారిశుధ్య లోపాలపై పత్రికల్లో వార్తలు వస్తే సరిదిద్దాలని అన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని అన్నారు.జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ప్రతి రోజు సిబ్బంది అటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చాలని అన్నారు.
మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. నాగర్ కర్నూలు జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జడ్పీ సీఈవో దేవ సహాయం, అదనపు డిఆర్డిఏ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం.

**–ప్రభుత్వ భూముల పరిరక్షణనే మా ధ్యేయం తహసిల్దార్ సుచరిత.**





కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 13 (తెలంగాణ కెరటం) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని తహసిల్దార్ సుచరిత హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంగళవారం పలు ఫిర్యాదులు వచ్చిన సందర్భంగా తహసిల్దార్ సుచరిత, ఆర్ఐ రమేష్, రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి బదలి అయిందన్న సమాచారం అందుకొని అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు. తహసిల్దార్ సుచరిత ఆదేశాలతో పలు సర్వే నెంబర్లలో ఆరు అక్రమ నిర్మాణాలు గుర్తించి వాటిని తొలగించామని తెలిపారు. ఇప్పటి వరకు పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టిన కూడా పద్ధతి మార్చుకోలేక పోతున్నారని అన్నారు. అదే పునరావృతమైతే చూస్తూ ఊరుకోమని హైడ్రా చట్టం చాలా కఠినంగా ఉంటుందని తెలిపారు. స్థానికుల అండదండలతో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కాశిరాం, రవి, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్ పలకపల్లికి దాతల సహకారం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల ప్రాథమికోన్నత పాఠశాల పలకపల్లికి గ్రామస్తులు విద్యార్థులకు అవసరమైన కొన్ని వస్తువులను అందజేశారు. విద్యార్థులకు డిజిటల్ తరగతుల కొరకు ప్రొజెక్టర్ను గుజ్జ రాజ వర్ధన్ రెడ్డి, ప్లేట్స్ గుజ్జ నారాయణ రెడ్డి, మల్టీ స్పీకర్ను గొర్ల తిరుపతయ్య, బూట్లను గుజ్జ బాల్ రెడ్డి, వల్లపు దివ్య మరియు సత్యనారాయణ, ప్రొజెక్టర్ స్క్రీన్ ఎ ఆర్ రెడ్డి, టై మరియు బెల్ట్ వల్లపు సంతోష్ రెడ్డి, ఈరమొల్ల రాములు, బ్యాడ్జీలు కంది శ్రీశైలం పాఠశాల పాఠశాల విద్యార్థులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న తమ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు తమ వంతు సహాయాన్ని అందజేయటం తమకు ఆనందంగా ఉందని దాతలు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. మునుముందు ఇలాంటి సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల మాట్లాడుతూ పాఠశాలకు గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలను తీర్చిదిద్దుతామని చెప్పారు. పాఠశాల ప్రగతికి గ్రామస్తులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, టీచర్స్ బిల్కీస్, తిరుపతయ్య గౌడ్, కల్పన, శేఖర్ ముదిరాజ్ మరియు విద్యార్థిని విద్యార్థులు జగన్ పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు విద్య చాలా ప్రాముఖ్యం


**–జిల్లా మహిళా సాధికారత అధికారిని మెంటర్ రేణుక**



తెలంగాణ కెరటం మక్తల్ ప్రతినిధి. మక్తల్ ప్రతి మహిళా విద్యారంగంలో బడి మాని ఇంటి దగ్గర ఉండే వారికి దూర విద్య ద్వారా ఆడపిల్లలకు ద్వారా 10వ తరగతి మరియు 12వ తరగతి కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనాయి మహిళలు రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికి విద్య అవసరమని అన్నారు మంగళవారం టేకులపల్లి శివారులో గల మహిళ రైతులతో అమే మాట్లాడారు ఇంట్లో ఉండే ప్రతి స్త్రీ కూడా కచ్చితంగా పదవ తరగతి చదవాలని ప్రభుత్వం సూచిస్తుంది అలాగే సమాజంలో ఉన్న ప్రతి మహిళ అభివృద్ధికి విద్యనే మొదటి సోపానమని ఆమె అన్నారు

## బాలాజీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స.

**–నాలుగున్నర కేజీల కణతి తొలగింపు.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 13:అరుదైన శస్త్ర చికిత్స చేసి డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలోని టీం ఏడున్నర కేజీల కణతిని తొలగించారు. బీబీపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ గత కొన్ని నెలల నుండి కడుపులో కణతితో బాధపడుతుంది. రామాయంపేట పట్టణం లోని బాలాజీ హాస్పిటల్ లో సర్జన్ డాక్టర్ హేమరాజ్ సింగ్, అనస్తీషియన్ డాక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో శనివారం శస్త్ర చికిత్స నిర్వహించి నాలుగున్నర కేజీల కణతి తొలగించారు. తొలగించిన కణతినీ పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు పంపించారు. ఆపరేషన్ సక్సెస్ అవ్వడం పట్ల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రామరాజు, ఎల్లవ్వ భర్త వెంకటిలు ఆనందం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి

**–జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సిఎంఆర్ డెలివరీ పై సివిల్ సప్లై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దారులు రైస్ మిల్లును నిరంతరం పర్యవేక్షణ చేస్తూ డెలివరీ వేగవంతమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. లక్ష్యానికి అనుగుణంగా డెలివరీ కాకపోతే రైస్ మిల్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానందం, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్లు కిష్టయ్య, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## 15 న శ్రీ ఉమామహేశ్వరాలయంలా లక్షబిల్వార్చన



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో ఈనెల 15న 12వ వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సిద్ధ రామయ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి.అంజనేయులు సూర్య ,పోలేపల్లి అనంత కుమార్,
బి .శ్రీనివాసులు తెలిపారు.పట్టణంలో అతిపురాతనమైన ఆలయ జీర్ణోద్ధరణ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం 12వ వార్షికోత్సవం జరగనుందన్నారు.వార్షిక బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు .ఈ సందర్భంగా 15న గురువారం తెల్లవారుజామున 4:30 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు .అనంతరం కలశ స్థాపన గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ,నాగ దేవత పూజ ఉమామహేశ్వరుల పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం స్వామివారి అలంకరణ ఉంటుందన్నారు. ఉదయం 8:00 గంటలకు ధ్వజారోహణం ,8:30 గంటలకు మహిళలచే కుంకుమార్చన,10:00 గంటలకు స్వామివారికి లక్షబిల్వార్చన కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. 12:30 గంటలకు మహా మంగళహారతి తదుపరి 1:00 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వరుల కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## బంగ్లాదేశ్లో హిందువులపై ముస్లింలు చేస్తున్న దాడులను నిరసిస్తూ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14 రోజు పరిగి యందు పార్టీలకు అతీతంగా హిందూ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర టెంపుల్ నుండి బహార్ పేట్, బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బంగ్లాదేశ్ లోని మైనారిటీలు గా ఉన్న హిందువుల పై దాడిని వెంటనే మానుకోవాలని దాడి చేసిన వారిని శిక్షించాలని నినాదాలు చేస్తూ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంరో కి మెమొరండం అందించారు. ఈకార్యక్రమంలోఅన్నిరాజయ పార్టీ నాయకులు,విద్యార్థులు, విద్యార్థినిలు, వ్యాపారస్తులు, హిందూ బంధుమిత్రులందరూ పాల్గొన్నారు...

## మెదక్ లో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది.

**–బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగయాత్ర.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 13: మెదక్ పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతదేశంలో ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని,చిన్న వయస్సు నుండి విద్యార్థులలో జాతీయవాదం పెంపొందాలని, స్వతంత్ర సమరయోధుల చరిత్ర విద్యార్థులకు బోధించాలని,అన్ని మతాలను సమానంగా చూసేదే భారతదేశమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ ,టౌన్ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ నందా రెడ్డి,ప్రభాకర్,రంజిత్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ ,ఓబిసి మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్,బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు నిర్మల రాకేష్ , సాయి సన్నీ, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.

## సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహించండి.

**–రాష్ట్రానికి పంచాయతీరాజ్ శాఖ లేఖ.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 13: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే కసరత్తు చేసినా ఆశించిన మేరకు పురోగతి లేకపోవడంతో అనిశ్చితి నెలకొన్నది.ఇదే సమయంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ వచ్చింది.వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్న టైంలో ఈ లేఖ రావడం గమనార్హం. రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నందున కేంద్రం నుంచి నిధులు విడుదల కావాలంటే ఎన్నికైన స్థానిక పాలనా వ్యవస్థ అనివార్యం కావడంతో ఈ లేఖ రాసినట్లు రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. అయిదే విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెండు రోజుల్లో రాష్ట్రానికి రానున్నారు. పంద్రాగస్టు తర్వాత దీనిపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది.ఒకేసారి నిర్వహించాలని సర్కారు భావన. తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని భావిం చింది. కానీ సుప్రీంకోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉన్నది. ఇందు కోసం కసరత్తు మొదలైనా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పోలింగ్ బూత్‌లవారీగా ఓటర్ల జాబితా రాకపోవడంతో ఆ ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. మరోవైపు కులగణన చేపట్టిన తర్వాత బీసీల జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నా ఆ ప్రాసెస్‌కు సమయం పట్టొచ్చన్న భావనతో ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలని రాష్ట్ర సర్కారు భావించింది. రైతు రుణమాఫీని పంద్రాగస్టులోపే పూర్తి చేస్తామంటూ సీఎం గతంలోనే స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం మాఫీ చేసింది. తుది విడత రుణమాఫీ కోసం కసరత్తు జరుగుతున్నది. ఫైనల్ ఫేజ్ కంప్లీట్ అయితే రైతుల్లో భారీ స్థాయిలో ఉపశమనం కలుగుతుందని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పొలిటికల్‌గా ప్రయోజనం ఉంటుందని కాంగ్రెస్ నేతల భావన.

రాష్ట్రంలో మొత్తం పంచాయతీలెన్నీ!


రాష్ట్రంలో ప్రస్తుతం 12,751 గ్రామ పంచాయతీలు (కొత్తగా ఏర్పాటు చేసినవి కలిపితే మొత్తం 12,772) ఉన్నాయి. మొత్తంగా 12,772 మంది సర్పంచ్‌లను,సుమారు 1.27 లక్షల మంది వార్డు సభ్యులను ప్రజలు ఎన్నుకోవాల్సి ఉన్నది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (2018) ప్రకారం సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పర్సన్ ఇన్‌చార్జిలను నియమించే అవకాశం లేదు. దీంతో పాటు సకాలంలో ఎన్నికలు జరగకపోతే గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాల్సి ఉంటుంది.

పంచాయతీ ఎన్నికల ప్రతిపాదనలు.

భారత రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు పూర్తి చేయాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో జనవరి లేదా ఫిబ్రవరిలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రభుత్వానికి గతంలోనే ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది. కానీ దీనిపై గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. ఆ వెంటనే లోకసభ ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో కనీసం ఆరు నెలల వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోయింది. దీంతో అప్పటివరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించింది.అక్టోబర్ తర్వాత. పంచాయతీ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తూ ఉంటే అక్టోబర్ తర్వాత నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం కాంగ్రెస్ నేతల నుంచి వ్యక్తమవుతున్నది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై ఆధారపడి ఎన్నికల తేదీలు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల ఖరారు చేయాల్సి ఉన్నందున క్షేత్రస్థాయి అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉన్నది. మొత్తం రిజర్వేషన్లు 50% మించొద్దని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం పోగా మిగిలింది. బీసీలకు కేటాయించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ ఖరారులో ఏ మాత్రం తేడాలొచ్చినా అది కోర్టుకు చేరి మొత్తం ఎలక్షన్ పైనే ప్రభావం చూపుతుందన్నది. ప్రభుత్వ ఆందోళన.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించి 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో పలువురు కోర్టుకు వెళ్లారు.

## మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలి.

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 13: మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారుల ను అదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో మంగళవారం మత్తు పదార్థాల రవాణా ను అరికట్టాలని జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాల , కళాశాలల, యువత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో పని చేస్తున్న వారి నీ పసిగట్టలని , పాఠశాలలు, కలశాలలు , కిరణా ,మెడికల్ షాపు ల పై నిఘా పెంచాలని,పాను షాపులను పరిశీలించాలని, కిరణా షాపు లలో అమ్మే చాక్లెట్స్ ,ఇతర తిను బండారాలు ను పరిశీలించాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని, మెడికల్ షాపు లా దగ్గర సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవన్నారు. యువత తెలిసి తెలియక మత్తుకు బానిసై బంగారం లాంటి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అన్నారు.యువత డ్రగ్స్, కొకైన్ ,గంజాయి లాంటి మత్తు పదార్థాల వల్ల చాలా అనర్థాలు కలుగుతాయి అన్నారు. ఆరోగ్యం,మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారాని, తల్లి తండ్రుల కూడా పిల్లల ప్రవర్తన ను తెలుసుకోవాలి అని, పిల్లల ప్రవర్తన లో మార్పు అనిపిస్తే పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డీఈవో రాధా కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,ఎక్సైజ్ అధికారులు,జిల్లా అధికారులు ,సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఆ భగవంతుని కృపతో దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలి

**–బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్**



దుబ్బాక:ఆగస్టు13,(తెలంగాణ కెరటం)ఆ భగవంతుని కృపతో దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని దుబ్బాక పట్టణంలో ని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారికి పుణ్యాహవాచనము, అంకురార్పణ,రక్షాబంధన్ పూజ విశ్వక్సేన పూజ కార్యక్రమంలో పాల్గొని సాక్షాత్తు ఆ తిరుమల వెంకటేశ్వర స్వామిగా కొలిచిన దుబ్బాక కళ్యాణ వెంకటేశ్వర స్వామికి వస్త్రాలు, బ్రాహ్మణులకు ఆరు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు దీక్ష వస్త్రములు, బ్రాహ్మణ సమారాధన అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్.ఈ కార్యక్రమంలో బాలాజీ టెంపుల్ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్,సెక్రటరీ చింత రాజు,వైస్ ప్రెసిడెంట్ చింతా నాగేందర్,ట్రెజరర్ నల్ల శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ సి బి శ్రీనివాస్, రాజమౌళి పంతులు,కొత్త దేవి రెడ్డి,అబ్బుల రాజాలింగం గౌడ్,రాగుల సిద్దిరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించిన ఎంఎల్సీ




తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్ట్ 13 :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ముత్యాల మాలతి–సురేందర్ రెడ్డి దంపతుల సహకారంతో పాఠశాలలోని 70 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి క్రీడా దుస్తులను అందజేసి, మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి మాలతి–సురేందర్ రెడ్డి తమ సొంత డబ్బులతో విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను ఇవ్వటం అభినందనీయమని, విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో రాణించాలని, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాస్ రావు, రాములు, ప్రవీణ్, మాధవి లత, సరిత, విజయలత, పిఆర్టీయు సభ్యులు మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, రాజేందర్,b తిరుపతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో మహేష్ అనే వ్యక్తి ప్రమాదానికి గురైమృతి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లి కి చెందిన సిరి కంటి మహేష్ 35 సంవత్సరాలు జాతీయ రహదారి 44 పై ఆటో డ్రైవర్ షేక్ రహీం అతివేగంగా, రాంగ్ రూట్లో ఆటో నడుపుతూ పెట్రోల్ బంకులో విధులు నిర్వహించేందుకు మహేష్ బైక్ పై వెళ్తుండగా ఆటో బైకును ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో చికిత్స కోసం సిరి కంటి మహేష్ ను జిల్లా కేంద్రంలోని హెూప్ హాస్పిటల్ కుతీసుకువెళ్లి చికిత్స చేయించడం జరిగిందని, అక్కడినుండి మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని మృతుని భార్య లక్ష్మి రోధిస్తూ తెలిపింది. ఆటో డ్రైవర్ షేక్ రహీం నిర్లక్ష్యంగా, అతివేగంగా, రాంగ్ రూట్లో నడిపి తన భర్త సిరి కంటి మహేష్ ప్రమాదానికి కారణమయ్యాడని మృతుని భార్య సిరి కంటి భాగ్యలక్ష్మి బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఏఎస్ఐ. శంకర్, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్న సిద్దిపేట టాస్క్ఫోర్స్ డ తొగుట పోలీసులు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి 40 క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదుతొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో ఆలపు రాజు, సోలంకి సంతోష్, కస్తూరి చింటు, గొల్లన రవి, నలుగురు కలిసి ట్రాలీ ఆటో టి ఎస్ 08యుబి–3009 వాహనంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు తొగుట పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తొగుట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/ కొమురవెల్లి ఆగస్టు 13:అక్రమంగా నిల్వ ఉంచిన 16.50 క్వింటాల్ల రేషన్ బియ్యాన్ని కొమురవెల్లి ఎస్ ఐ రాజుగౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా %హా×% మాట్లాడుతూ కొమురవెల్లి కి చెందిన కడమంచి మల్లేశం, కడమంచి తిరుపతి లు కలిసి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొని తూప్రాన్ కు చెందిన సందీప్ అనే వ్యక్తికి అమ్ముతామని వారు తెలిపారని అన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేఖ పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తప్పిపోయి వచ్చిన బాలుని బాలసధన్ లో చేర్చిన ఎస్ ఐ ఇందిర



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన గుత్తిలిని బాలుడు రావడంతో విధుల్లో ఉన్న పోలీసులు బాబుని కనుగొని బాబుని కనుగొని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. బాలుడి వివరాలను తెలుసుకున్న స్థానిక ఎస్సై ఇందిర బాలుని పేరు నరసింహ అని తల్లి పద్మ అని తమది ఖిల్లా ఘన్పూర్ గ్రామమని చెప్పాడు.దీనితో ఖిల్లా ఘన్పూర్ పోలీసులకు సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు. బాలుని రక్షణ కోసం పట్టణంలోని బాలసదనలో రెండు జతల కొత్త బట్టలను ఇప్పించి బాలసదన్ ఇన్చార్జికి బాలుడిని సంరక్షణ నిమిత్తం అప్పజెప్పారు. బాలుడికి సంబంధించిన బంధువులు కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో 9494885326 నెంబర్ కు సంప్రదించాలని ఆమె సూచించారు.

# బీబీ పేటలో అగర్ధిరంగా జండా ఎగురవేత.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలంలో అన్ని గ్రామాల బిజెపి నాయకులు పార్టీ ఆదేశాల మేరకు మండలంలో హర్గర్ తీరంగ జెండా అలాగే స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను శుద్ధిచేసి పూలమాలలు వేశారు. నాయకులు ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు. పాల్గొనడం జరిగింది.

# పట్టణంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 13చేర్యాల పట్టణంలో మంగళవారం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, నాయకులు మన్నే సత్యవర్ధన్, పుర్మా సంజీవ రెడ్డి, గుస్కా రాందాసు లు మాట్లాడుతూ పట్టణంలోని మహనీయుల విగ్రహాలను శుభ్రం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. హర్ ఘర్ తిరంగ్ యాత్రను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరి కి వారు ధన్యవాదములు తెలిపారు.ఈ ర్యాలీలో ఆయా కళాశాల, పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..



తెలంగాణ కెరటం ఆగస్టు 13కౌటాల : ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కౌటాల సిఐ ముత్యం రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ర్యాగింగ్, మత్తు పదార్థాలు, 100 డయల్పై అవగాహన కల్పించారు. చదువుకుంటున్న మీరంతా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ పేమెంట్, లింక్లు, ఓటిపి, ఏటిఎం పిన్ నంబర్, ఆధార్ ఇతర మన వ్యక్తి గత వివరాలను గుర్తు తెలియని వ్యక్తులకు తెలియచేయరాదన్నారు. యువత మత్తు పదార్థాలు, వ్యసనాలకు అలవాటు అయితే వారి జీవితాలు నాశనం అవుతాయన్నారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్సై మధుకర్, ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, తదితరులున్నారు.

# బెజ్జంకి సహకార సంఘంను సందర్శించిన ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధుల బృందం




తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 13 :మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను, ప్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, సీఈఓఎన్. సత్యనారాయణరావు తో కలిసి మంగళవారం రోజున తొమ్మిది ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధుల బృందం సందర్శించారు. గత కొద్దిరోజుల క్రితం శ్రీ బైద్యనాథ్ సింగ్, డీజీమ్ /ఎఫ్ఎం ఆధ్వర్యంలో బ్యాంక్లలో రిస్క్ మేనేజ్మెంట్, రిస్క్ బేస్డ్ ఆడిట్పై క్యాంపస్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగిందని, అందులో భాగంగా బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 23 మంది ఫీల్డ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ తన్నీరు శరత్ రావు మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా జరిగే లావాదేవీలు, వడ్ల కొనుగోలు, వ్యవసాయ రుణాలు, మక్కలు, పొద్దు తిరుగుడు, శనగలు, పెట్రోల్ బంక్, ఫంక్షన్ హాల్, ఫర్టిలైజర్, సిఎస్సి, లాకర్స్ అవైలబుల్, గోల్డ్ లోన్స్, ధీర్ఘ కాలిక రుణాలు, గృహ రుణాలు, ఈ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్నామని, రైతులకు, ప్రజలకు జరుగుతున్న మేలును ప్రతినిధుల బృందానికి తెలియజేశారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధుల బృందం మాట్లాడుతూ బెజ్జంకి సహకార సంఘం అభివృద్ధి, లాభాల బాటలో నడుస్తుందని మా రాష్ట్రాలలో కూడా ఇలాంటి సేవలు అందిస్తామని సంతృప్తిని వ్యక్తం చేస్తూ, సహకార సంఘం చైర్మన్, పాలకవర్గం మరియు సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, కెడీసీసీ బ్యాంక్ సీఈఓ ఎన్.సత్యనారాయణ రావు, ప్యాక్స్ అభివృద్ధి విభాగం సత్యనారాయణ, సంఘం ఉపాధ్యక్షులు బండి రమేష్, డైరక్టర్లు సీత భూమయ్య, బెజ్జంకి నరేష్ బాబు, అన్నాడి రవిందర్ రెడ్డి, గుడెల్లి లక్ష్మన్, అన్నాడి శ్రీనివాస్ రెడ్డి, మచ్చ రాజెషం, బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, సొసైటి సీఈఓ శ్రీనివాస్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కృషితో కదిలొచ్చిన ప్రభుత్వం

**–పెద్దాపూర్ గురుకులాన్ని సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి**

**–రూ.05 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ప్రకటన**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,13: జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల వరుస మరణాల పట్ల కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తీవ్రంగా స్పందించి, విషయాన్ని పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దాపూర్ వరుస సంఘటనలపై ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు గురుకులాన్ని సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు, మృతి చెందిన విద్యార్థులను నిజామాబాద్, మెట్పెల్లి, జగిత్యాల ప్రాంతాలకు వెళ్లి పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. సమస్యను ఎప్పటికప్పుడు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. పెద్దాపూర్ వరుస సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడంలో సక్సెస్ అయ్యారు. ప్రభుత్వం స్పందించడంతో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించి, గురుకులంలో అన్ని వసతులతో పాటు విద్యార్ధుల రక్షణకు పటిష్ట చర్యలు చేపడతామని, మృతి చెందిన విద్యార్థులకు రూ.05 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరెస్పీ..





తెలంగాణ కెరటం ఆగస్టు 13కౌటాల, మండలంలోని గుండాయిపేట గ్రామంలో ఇటీవల జ్వరంతో మృతి చెందిన జాడే పూజ, బోయర్ కాళీదాస్ కుటుంబీకులను బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి, జ్వరం తీవ్రత తదితరాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు. మీ కుటుంబాలకు అండగా ఉంటానని అధైర్య పడొద్దన్నారు.సరదాగా చిన్నోడితో గుండాయిపేట గ్రామంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెూం వర్క్ చిన్నోడితో మాట్లాడుతు కాసేపు తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఏం పాఠాలు నేర్పించారు? హెూం వర్క్ ఏం ఉంది? ఇలా అడిగి పుస్తకాలను చదివారు. తన బాల్యంలో ఇలాంటి పుస్తకాలు లేవని తాను చదివిన చదువుకు ఇప్పటి చదువుకు చాలా తేడాలు ఉన్నాయన్నారు. పెద్ద అయినాక ఏం అవుతావని సరదాగా చిన్నోడిని అడిగి ఆల్ ది బెస్ట్ యువర్ బ్రైట్ ఫ్యూచర్ అని అభినందించారు. ఆయన బీఆర్ఎస్ నాయకులున్నారు.

# విజయోత్సవ ర్యాలీకి భారీగా తరలిన ఎంఆర్పిఎస్ శ్రేణులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్ట 13:ఎంఆర్పిఎస్ విజయోత్సవ ర్యాలీకి మంగళవారం చేర్యాల పట్టణంతో పాటు ఆయా గ్రామాల నుంచి ఎంఆర్పిఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు భూమిగారి మనోహర్, కర్రోళ్ల నవజీవన్, గడిపే బాలనర్సయ్య, మల్లిగారి యాదగిరి లు మాట్లాడుతూ వర్గీకరణ తో ఎంతో మందికి న్యాయం జరుగుతుందని అన్నారు. వర్గీకరణ కోసం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఎంతో శ్రమించి చివరకు సాధించి హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. కని వినని పద్ధతిలో జరిగే ర్యాలీ, జన నీరాజనాన్ని తిలకించేందుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బండ ఐలయ్య, దర్శనం వెంకన్న, శ్రీకాంత్, నర్సిములు,రాజేష్, జూకయ్య లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.



# ఆరోగ్యం

## గుండె ఆరోగ్యానికి ఈ ఆహారాల ఖచ్చితం



దేశంలో గుండె సమస్యలతో ఎంతో మంది బాధపడుతున్నారు. గుండె సంబంధిత వ్యాధుల కారణంగా ఎంతో మంది మరణిస్తున్నారు. వేళకు ఆహారం తీసుకోకపోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు, తగినంత వ్యాయమం లేకపోవడం వంటివి గుండె పనితీరును మందగింపజేస్తున్నాయి. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోవడం కూడా గుండె పనితీరును ప్రభావితం చేస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చేపలు తింటే ఉపయోగాలెన్నో: సాధారణంగా చేపలు ఎక్కువగా తినేవారిలో హృదయ సంబంధిత వ్యాధులు తక్కువేనంటున్నారు వైద్య నిపుణులు. చేపల్లో ఉండే ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. ఆకు కూరలు: ఆకు కూరలు గుండెకు ఎంతో మంచిది. క్యాన్సర్ వంటి రోగాలను సైతం దరిచేరనివ్వవు. పాలకూర, కొత్తమీద, ర్యాడిష్ మొదలైన వాటిలో కొవ్వు శాతం తక్కువ ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, కాల్షియం, పోటాషియం ఎక్కువగా లభిస్తాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పర్చడంలో ఎంతో సహాయపడతాయి. రోజూ ఆహారంలో భాగంగా ఇవి తీసుకునేవారికి మిగిలిన వారితో పోలిస్తే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు 11 శాతం తక్కువగా ఉంటాయి. ఓట్స్: ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్టులో ఓట్స్ తినడం గుండెకు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో లభించే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. అందుకే ప్రతిరోజు ఓట్స్ తీసుకోవాలి. గోధుమలు, బార్లీ, పప్పు ధాన్యాలు, బీన్స్ మొదలైనవి ఆహారంలో తీసుకోవడం మంచిది. వీటిలో ఉండే విటమిన్స్, ఐరన్, ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. దీని ద్వారా గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఇవే కాకుండా టోమాటోలు, యాపిల్స్, సోయా వంటివి రోజువారీగా తీసుకున్నట్లయితే గుండెను పూర్తిగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




## అధిక ఉప్పు ఆ సమస్యలకు కారణం..

ఇప్పుడున్న జీవనశైలి కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతన్నాయి. తినే ఆహారం కారణంగా కూడా అనారోగ్యానికి గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతోంది.ఇక మనం ప్రతినిత్యం వంటకాల్లో వాడేది ఉప్పు. చాలా మంది కేవలం రుచి కోసమే పలు వంటకాలను చేసుకుని వాటిని ఆస్వాదిస్తుంటారు. అయితే చాలా వరకు వంటకాలు ఏవైనా సరే.. ఉప్పు లేకుండా వాటికి రుచి రాదు. ఏ వంటకంలో అయినా సరే.. ఉప్పు తగినంత పడాల్సిందే. అయితే ఉప్పు తగినంత తింటే మన ఆరోగ్యానికి ఏమీ కాదు. కానీ ఉప్పు మోతాదు మించితే మాత్రం మనకు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. బీపీ, గుండెపోటు, కిడ్నీ సమస్యలు వస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం మనం తగినంత మోతాదు కన్నా ఎక్కువ ఉప్పు తింటే మన శరీరం మనకు పలు లక్షణాలను తెలియజేస్తుంటుంది. వాటిని బట్టి మనం ఉప్పు ఎక్కువగా తింటున్నామని తెలుసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు తగ్గించాలి. ఉప్పు ఎక్కువగా తింటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన: ఉప్పు ఎక్కువగా తింటే రోజులో మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు వెళ్లాల్సి వస్తుంది. ఉప్పులో ఉండే సోడియంను శరీరం బయటకు పంపేందుకు నీటిని ఎక్కువగా ఉపయోగించుకుంటుంది. అందుకే మనకు తరచూ మూత్రం వస్తుంది. మీకు గనక డయాబెటిస్ లేనట్లయితే, మూత్ర విసర్జనఎక్కువగా అవుతున్నట్లయితే.. అప్పుడు మీరు ఉప్పు ఎక్కువగా తింటున్నారని అర్థం చేసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు శాతాన్ని తగ్గించుకుంటే మంచి. లేకపోతే సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. శరీరంలో వాపులు: ఉప్పు ఎక్కువగా తినేవారి శరీరంలో వాపులు వస్తాయి. ముఖ్యంగా కాలి మడమ భాగంలో ఉబ్బుతుంది. అక్కడ వేలితో టచ్ చేస్తే చర్మం లోపలికి పోతుంది. దానికి కారణం ఆ భాగంలో నీరు ఎక్కువగా చేరడమే. ఉప్పు ఎక్కువగా తినేవారిలో ఈ సమస్య కనిపిస్తుంది. దీన్నే ఎడిమా అని కూడా అంటారు. ఆహారంలో ఉప్పు తగ్గిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.


## గుడ్డే కదా అని చీప్‌గా చూడకండి..

ప్రోటీన్, మంచి పోషక వనరులలో గుడ్లు ఒకటి.. అందుకే.. గుడ్డు ఆరోగ్యానికి వెరీగుడ్డు అంటారు.. గుడ్లతో కూడిన అల్పాహారం చాలా ఆరోగ్యకరమైనది. గుడ్డులో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు, వివిధ మినరల్స్ మన శరీరంలోని వివిధ అవయవాలను ఆరోగ్యంగా, బలంగా ఉంచుతాయి. అందువల్ల గుడ్లను చౌకగా, సులభంగా లభించే సూపర్ ఫుడ్ అంటారు. ఇవి అన్ని వయసుల వారికి మంచివి.. ఆరోగ్యాన్ని కాపాడటంలో చాలా సహాయపడతాయి.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలంటే ఆహారంలో గుడ్లు తప్పనిసరిగా చేర్చాలి. ఒక పెద్ద గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది.. ఇది కండరాల బలానికి ఉపయోగపడుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కూడా గుడ్లు మేలు చేస్తాయి. విటమిన్లు – ఖనిజాలు: గుడ్లు ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు.. అనేక ఇతర పోషకాలతో నిండి ఉంటాయి. గుడ్డు పచ్చసొనలో చాలా ప్రోటీన్లు ఉంటాయి. ఇది చాలా పోషకాలను కలిగి ఉంటుంది.. ఇది ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రోటీన్ – గుడ్డు పచ్చసొనలో 2.7 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది.. ఇది మన కండరాలను నిర్మించడంలో, బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. శరీర కండరాలకు ప్రోటీన్ చాలా ముఖ్యమైనది. లుటిన్– గుడ్లలో ఉండే లుటిన్ మెదడు అభివృద్ధికి– మన జ్ఞాపకశక్తికి పదును పెట్టడానికి సహాయపడుతుంది. విటమిన్ డి– గుడ్లలో విటమిన్ డి ఉంటుంది. దృఢమైన ఎముకలకు విటమిన్ డి అవసరం. ఇది ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచుతుంది. విటమిన్ ఎ– గుడ్డు సొనలో విటమిన్ ఎ తగినంత మొత్తంలో ఉంటుంది, ఇది మన కంటి చూపును కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఒమేగా –3 కొవ్వు ఆమ్లాలు – గుడ్లు ఒమేగా –3 కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి.

ఇవి గుండె జబ్బులను నివారించడంలో, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక వ్యవస్థ – గుడ్లలో సెలీనియం, ప్రోటీన్లతో పాటు విటమిన్లు A, D, E, B12 పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి మన శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడం– గుడ్లు తిన్న తర్వాత ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. ఫలితంగా మీరు తక్కువ కేలరీలు వినియోగిస్తారు. గుడ్లలో సరైన మొత్తంలో ప్రోటీన్ ఉంటుంది. ఇది మీ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఇంకా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శరీరానికి అవసరమయ్యే 9 అమైనో ఆమ్లాలను కలిగి ఉన్న ఏకైక ఆహారం గుడ్లు. అందుకే తినే ఆహారంలో గుడ్లు తప్పకుండా



చేర్చుకోవాలని.. రోజూ ఒక గుడ్డు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. కొన్ని సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాలు సూచనలు పాటించి తీసుకోవడం మంచిది..



## ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పిగా ఉంటుందా?

సాధారణంగా మనందరికీ ఏదో ఒక సమయంలో తలనొప్పితో బాధపడుతుంటాం. కానీ మానసిక ఒత్తిడి వల్ల ఈ విధమైన తల నొప్పి వచ్చినా.. పెద్దగా పట్టించుకోం. మరి కొందరు మైగ్రేన్‌తో బాధపడుతుంటారు.అందువల్ల వారికి వచ్చే తల నొప్పికి కారణం మైగ్రేన్ అని భావించి లైట్ తీసుకుంటూ ఉంటారు. ఈ నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి చిన్న ట్యాబ్లెట్ తీసుకుని తమ పనుల్లో మునిగిపోతుంటారు. నొప్పి తగ్గిన తర్వాత, మళ్లీ దాని గురించి పట్టించుకోరు. కానీ ఈ పద్ధతి అస్సలు మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. తలనొప్పికి అనేక కారణాలు ఉండవచ్చు. ప్రత్యేకించి ఎటువంటి హెచ్చరిక లేకుండా అకస్మాత్తుగా దాడి చేసే ఈ విధమైన తలనొప్పిని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా వాంతులు, కళ్లకు చీకటి కమ్మటం, మైకం వంటి లక్షణాలతో కూడిన తలనొప్పిని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదట.ఎందుకంటే ఇవన్నీ మైగ్రేన్ లక్షణాలు మాత్రమే కాదు బ్రెయిన్ ట్యూమర్ లాంటి చాలా పెద్ద సమస్యకు ఇవే లక్షణాలు కనిపిస్తాయట. కానీ బ్రెయిన్ ట్యూమర్ పదం వినగానే భయపడిపోకండి. నేటికాలంలో ఈ వ్యాధికి అధునాతన వైద్య విధానం ద్వారా సకాలంలో చికిత్స అందించి నయం చేసే అవకాశం ఉంది. ఇందుకు స్వీయ అవగాహన చాలా అవసరం. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలను ఎలా అర్థం చేసుకుంటారు అనే దానిని బట్టి సకాలంలో వైద్యం అందించడానిక అవకాశం ఉంటుంది. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలలో ఒకటి తీవ్రమైన తలనొప్పి. కానీ ఈ తలనొప్పి వేరు. ఉదయం మేల్కొన్న తర్వాత తీవ్రమైన తలనొప్పి, జ్వరం, మరే ఇతర కారణం లేకుండానే అకస్మాత్తుగా వణుకు వంటి లక్షణాలు సంభవించవచ్చు. మళ్ళీ కొంత సమయం తరువాత దానికదే స్వయంగా తగ్గుతుంది. అలాగే జీర్ణ సంబంధమైన సమస్య లేకపోయినా వాంతులు అవడం, రోజంతా నిద్రపోవడం, వణుకు, బద్ధకం, మతిమరుపు బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు కావచ్చు. కొన్ని లక్షణాలు కణితి ఉన్న మెదడులోని భాగంపై కూడా కనిపిస్తాయి.మెదడు కణితులకు నిర్దిష్ట కారణమంటూ ఏదీ లేదు.

## బీపీ మెడిసిన్ వాడే వాళ్లు ఈ విషయాలు పక్కాగా తెలుసుకోవాలి..

బిపి ఉన్నవాళ్లు బీపీ మెడిసిన్స్‌ని ఎంత త్వరగా మొదలు పెడితే అంత త్వరగా గుండె సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్ సమస్యలు బారిన పడకుండా చూసుకోవచ్చని చాలా అధ్యయనాల్లో వెల్లడైంది. కానీ బీపీకి మందులు వాడుతున్న వాళ్ళు విధిగా కొన్ని చిట్కాలు ఫాలో అవ్వాలంటున్నారు ప్రముఖ నెఫ్రాలజిస్ట్ పీఎస్ వలీ. మొట్టమొదట ఫాలో అవ్వాల్సింది రోజు క్రమం తప్పకుండా వాడాలి. రాత్రిపూట వాడాలని సూచించిన మందుల్ని రాత్రిపూట వాడాలి అలా కాకుండా తరచుగా మర్చిపోతూ ఇష్టం వచ్చినట్లు చేసుకోవడం వల్ల మన శరీర వ్యవస్థలు కన్ఫ్యూజ్ అయిపోయే చాన్స్ ఉంది. బిపి మెడిసిన్స్ వాడే వాళ్ళు తెలుసుకోవాల్సిన రెండో అంశం ఎప్పుడైనా విపరీతంగా విరేచనాలు అవుతున్నా, వాంతులవుతున్నా,

లేక తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నా%౫% లో బీపీ వచ్చే అయ్యే ఎక్కువగా ఉంటాయి. సో అలాంటి రోజుల్లో ఇంటిదగ్గర బీపీ చూసుకొని బిపి సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉంటే మాత్రమే బిపి టాబ్లెట్స్ వాడాలి.ఆహారంలోఒక్కసారిగా విపరీతంగా మార్పులు చేసినా , బిపిలో హెచ్చుతగ్గులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సో ఆహారంలో పూర్తిగా ఉప్పు తగ్గించినా లేక ఉప్పు ఎక్కువ తీసుకుంటున్నా క్రమం తప్పకుండా ఇంటి దగ్గర బీపీ చూసుకొని, బీపీలో వచ్చే మార్పులను వైద్యులకు తెలియజేసి వారి సలహా ప్రకారం బీపీకి మెడిసిన్స్ డోస్ అడ్జస్ట్ చేసుకోవాల్సి వస్తుంది.

పైన చెప్పిన ప్రికాషన్స్ ఫాలో అవ్వడం వల్ల బిపి టాబ్లెట్స్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ ని మనం చాలా వరకు తగ్గించుకోగలం అని డాక్టర్ పీఎస్ వలీ తెలిపారు.

## రెడ్‌పియర్ పండ్ల గురించి తెలుసా?



పండ్లు మన శరీరానికి పోషకాలను అందిస్తాయి. మీ రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల మీకు గొప్ప ప్రయోజనాలు లభిస్తాయి. అందుకే ప్రతి సీజన్‌లోని పండ్లను రుచి చూడాలని పిల్లలకు వైద్యుల నుంచి ఇంట్లోని పెద్దల వరకు సూచిస్తున్నారు. రెడ్ పియర్ (ఎరుపు పియర్స్). ఈ పండు వర్షాకాలంలో లభిస్తుంది. ఈ పండు ఆరోగ్యానికి ముఖ్యమైనది. రెడ్ పియర్‌ను పేదవారి ఆపిల్ అంటారు. ఈ పండు చాలా ఆరోగ్యకరమైన పండు. ఈ పండును డైట్‌లో చేర్చుకోవడం వల్ల చాలా ప్రయోజనాలను పొందొచ్చు. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చాలా మందికి ఈ పండు గురించి పెద్దగా తెలియదు. ఎర్రని పియర్ తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం.రెడ్ పియర్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే ఎర్రటి పియర్ పండు మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది. ఈ పండులో రాగి మూలకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇది సంక్రమణకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇస్తుంది. గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో ఎరుపు రంగును ఉపయోగిస్తే, వారు చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. ఇందులో ఫోలిక్ యాసిడ్ ఉన్నందున, ఈ పండు జన్యుపరమైన వైకల్యాన్ని నివారిస్తుంది. తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి రెడ్ పియర్ కూడా ఉపయోగపడుతుంది. రెడ్ బేరిలో ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ పండు వినియోగం గుండె జబ్బులకు ఉపయోగకరంగా ఉంటుంది. రెడ్ పియర్ లో ఆంథోసైనిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. అందువల్ల, రెడ్ పియర్‌ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల టైప్–2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. రెడ్ పియర్ లో విటమిన్ ఎ, సి, కె పుష్కలంగా ఉన్నాయి. తద్వారా ఫ్రీ రాడికల్స్‌ను కాపాడుకోవచ్చు. ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్ ఎక్కువగా ఉండటం వల్ల కణాలకు నష్టం జరగకుండా కాపాడుతుంది.

# సానిటేషన్ పై శ్రద్ధ పెట్టండి

మొదటి పేజీ తరువాయి భాగం

సీతక్క, అధికారులకు ఆదేశాలు జారి చేసారు. స్వచ్ఛదనం-పచ్చదనం స్పెషల్ డ్రైవ్ లో అనుకున్న ఫలితాలు సాధించినప్పటికీ..సానిటేషన్ మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యం సరిగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ...అందుకే పల్లెల్లో నిరంతం స్పెషల్ డ్రైవ్ ను కొనసాగించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతం తదితర అంశాలపై జిల్లా పంచాయతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క మంగళ వారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, కమిషనర్ అనితా రామచంద్రన్ తో కలసి...ఆయా అంశాల్లో సాధించిన పురోగతిని జిల్లాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం సక్సెస్ కోసం జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మీకుల వరకు అంతా బాగా కష్టపడ్డారని అభినందించారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవం రోజు సన్మానించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గతంలో పోలిస్తే స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరిగిందని.. దాన్ని మరింత మెరుగు పరచాలని మంత్రి సూచించారు. మండలాల వారిగా నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పారిశుధ్య పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రతి నెలలో మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేసారు. ఆయా జిల్లాల్లో పారిశుధ్య లోపాలపై వార్తలు రావడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టిన తర్వాత అలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఆ సందర్భంగా పారిశుధ్యానికి అవసరమైన బ్లీచింగ్ పౌడర్, ఇతర మెటిరియల్ కొరత ఎక్కడా లేదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే పారిశుధ్య నిర్వహణలో లోటు పాట్లుంటే సరిదిద్దుకోవాలని..అదే సమయంలో తప్పుడు వార్తలు వస్తే వాస్తవాలను ప్రజలకు తెలియ చేప్పాలన్నారు మంత్రి సీతక్క. ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవాలని మంత్రి



స్పష్టం చేసారు. గత ప్రభుత్వం లో చికెన్ గునియా వంటి విష జ్వరాలతో ఊర్లకు ఊర్లు మంచాన పడ్డాయని..ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవని గుర్తు చేసారు. జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామ పంచాయతీల్లో నియమితులైన స్పెషల్ అధికారులు ప్రతిరోజు కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ప్రతి రోజు సిబ్బంది హాజరును, చేసిన పనుల వివరాలను పై అధికారులకు నివేదించాలని చెప్పారు. అప్పుడే సిబ్బంది బాద్యతలో పనిచేస్తారని మంత్రి పేర్కొన్నారు. పల్లెలతో అందరికీ అనుబంధం ఉన్నందున పల్లెలు పచ్చదనం, పరిశుభ్రతతో కలకల లాడేలా చూడాలని కోరారు. విద్యార్థులకు పారిశుధ్యం మీద, దోమల నివారణపై అవగాహన పెంచింతే అనుకున్న ఫలితాలు సాధిస్తామన్నారు.

జబ్బులు, వాటికి గల మూలాలను ప్రజలకు తెలియ చెబితే సగం రోగాలు మాయం అవుతాయన్నారు. ప్రతి రోజు నీటి నిల్వలను శుభ్రపరిచేలా డ్రై డే ను ఖచ్చితంగా పాటించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాం లు పంపిణి చేసేలా ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి సీతక్క జిల్లా అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల్లో కోటి మంది మహిళలు చేరేలా అదికారులు చొరవ చూపాలని చెప్పారు. మహిళా సంఘాల ఆర్ధిక బలోపేతం కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెరిగేలా చూడాలన్నారు. ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. పీఆర్ %డ% ఆర్ డీ కార్యదర్శి మాట్లాడుతూ..స్వచ్ఛదనం-పచ్చదనం పొగ్రాంను కొనసాగించాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్ కు బ్రేక్ వేస్తే పారిశుద్యం పడకేసే ప్రమాదం ఉందన్నారు. గ్రామాల్లో సచ్చదనం పచ్చదనం పెరిగేలా చూడాలన్నారు.

సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవ రాజన్ మాట్లాడుతూ..మహిళా సంఘాల బలోపేతంపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి మహిళను మహిళా సంఘాల్లో బాగం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పీఆర్ %డ% ఆర్ డీ కమీషనర్ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ. .గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసేందుకు సగ్రిగేషన్ షెడ్స్ వినియోగాన్ని పెంచాలన్నారు. దోమల నివారణ కోసం గ్రామాల్లో ఫాగింగ్ కొనసాగించాలన్నారు.

# హెచ్.ఆర్.ఆర్.ఆర్. భూసేకరణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వండి



హైదరాబాద్, ఆగష్టు 13 : హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (HRRR) ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారం లోగా ఈ ప్రాజెక్టు కు సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని సంబందిత జిల్లా కలెక్టర్ లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, %=ఒదీ% శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక %===% ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

ఎల్లారెడ్డి, ఆగస్టు13(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం వాడి గ్రామానికి చెందిన పొన్నాల నరసింహులు సెల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. బాధితుడు పీఎస్ లో ఫిర్యాదు చేశారు.

ఎస్ఐ సట్టు అనిల్ సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫిర్యాదుదారుడైన పొన్నాల నరసింహులు పోగొట్టుకున్న మొబైల్ ని మంగళవారం తిరిగి అందజేశారు. ఎస్సై అనిల్ కు బాధితుడు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సై భువనేశ్వర్ రావుకు ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు

జుక్కల్, ఆగస్టు13(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి నూతనంగా విచ్చేసిన జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ రావుకు మంగళవారం మధ్యాహ్నం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి వారితోపాటు బాలాజీ, తదితరులు పాల్గొని జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ రావు కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎల్లవేళలా జుక్కల్ మండల ప్రజలు పోలీస్ శాఖ అధికారులకు సహకరించాలని, జుక్కల్ ఎస్సై అన్నారు.

# హైదరాబాదులో కాగ్నిజెంట్ క్యాంపస్ కు నేడు శంకుస్థాపన...

మొదటి పేజీ తరువాయి భాగం

న్యూజెర్సీలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా కాగ్నిజెంట్ కంపెనీ పది రోజుల్లోనే కొత్త క్యాంపస్ విస్తరణకు శ్రీకారం. ఒప్పందంలో భాగంగా తమ కంపెనీ విస్తరణ ప్రణాళికలను ముందుగానే వెల్లడించింది. హైదరాబాద్ లో 10 లక్షల చదనపు అడుగుల కొత్త క్యాంపస్ నెలకొల్పుతామని, అదనంగా 15వేలమందికిఉద్యోగాలులభిస్తాయనిప్రకటించింది.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త క్యాంపస్ ఫోకస్? చేస్తుంది. అమెరికా, దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని ఈ నెల 14వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అదేరోజు కాగ్నిజెంట్ కంపెనీ శంకుస్థాపనలో పాల్గొంటారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ కూడా హాజరవుతారు.

1994లో చెన్నై కేంద్రంగా ఆవిర్భవించిన కాగ్నిజెంట్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. హైదరాబాద్‌లో 2002 నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. ఐటీ కారిడార్‌లోని వివిధ ప్రాంతాల్లో ఐదు క్యాంపస్?లు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు 57 వేల మంది ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్‌కు పేరుంది. గడిచిన రెండేండ్లలో ఈ కంపెనీ రాష్ట్రంలోని 34 వివిధ విద్యాసంస్థల నుంచి 7500 మంది ప్రెషర్లకు ఉద్యోగాలు ఇచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో కాగ్నిజెంట్ కంపనీ తెలంగాణ నుంచి రూ. 7725 కోట్ల ఐటీ ఎగుమతులను నమోదు చేసింది. గడిచిన అయిదేండ్లలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఈ కంపెనీ రూ. 22.5 కోట్లతో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టింది.

# బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయం



హైదరాబాద్,ఆగస్టు13(వుదయం ప్రతినిధి): బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డినీ అన్ని రకాలుగా గౌరవించిన పార్టీని వీడటం ఆయనకే నష్టమని చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. ఐతే కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్లైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని... మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ బై ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని...బీఆర్ఎస్ కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. బై ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.గులాబి జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా... గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్ కు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ఆ సంస్థకు ఇవ్వొద్దు

– తహసీల్దార్ కు సీఐటీయూ వినతి



హైదరాబాద్,ఆగస్టు13(వుదయం ప్రతినిధి): మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ లాంటి సంస్థలకు అప్ప చెప్పకూడదని సిఐటియు ఆధ్వర్యంలో యాచారం మండల తాసిల్దార్ అయ్యప్ప గారికి మండల గారికి వినతిపత్రం అందజేశారులి ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై .స్వప్న మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల పైచిలుకు కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండి పిల్లలకు పెడుతున్న సంవత్సరానికి ఒకటి రెండుసార్లు బిల్లులు చెల్లిస్తూ జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ నటిస్తూ గత కేసిఆర్ ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని కార్మికులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారిని పేర్మినెంట్ చేసి పదివేల వేతనం ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ జీతాలు చెల్లించకపోవడం బిల్లులు పెండింగ్లో ఉండడం అప్పులు చేసి ఉన్న బంగారాన్ని తాకట్టుపెట్టి విద్యార్థులకు వండిపెట్టి పొట్ట నింపుతుంటే కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా మధ్యాహ్న భోజనాన్ని హరే రామ హరే కృష్ణ మ నా అక్షయపాత్ర లాంటి సంస్థలకు అప్పజెప్పాలని కొడంగల్ లో పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడానికి ప్రయత్నించారు దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అలాంటి ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని 54,000 మంది కార్మికుల పొట్టలు కొట్టే ఈ పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులను కొనసాగించాలని 10,000 వేతనాన్ని ఇచ్చి ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించి కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని లేని పక్షంలో కార్మికులను అంతా ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చందు నాయక్, ఎల్లేసు, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు, చంద్రకళ, మల్లారి నాయకులు పద్మ, యాదమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు



నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థి కార్తీక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సీతక్కధైర్యంగా ఉండాలని కార్తీక్ తల్లిదండ్రులకి చెప్పిన సీతక్కకార్తీక్ కి అందుతున్న వైద్యాన్ని తెలుసుకున్న సీతక్క మెరుగైన వైద్యం అందిస్తున్నామని సీతక్కకు తెలిపిన నిమ్స్ డాక్టర్లు గత కొంతకాలంగా మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కార్తీక్

# విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ ను అలవరచుకోవాలి



ధర్మపురి,ఆగస్టు 13(వుదయం విలేఖరి):విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ నైతికతను అలవరచుకోవాలని ముప్కాల్ ఎస్సై చిటన్నోజు భాస్కర్ చారి చరవాణి ద్వారా సందేశాన్ని అందించారు. మంగళవారం మండలంలోని తుమ్మేనాల గ్రామానికి చెందిన భాస్కర్ చారి తమ ఊరి మీద మమకారం తో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు వితరణ చేయగ వారి తండ్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సంధర్భంగా వారు చరవాణి ద్వారా విద్యార్థుల తో మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణను, సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సముద్రాల శిరీష తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలను ప్రక్షాళన చేస్తాం... నిధులు సమకూరుస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలను ప్రక్షాళన చేసి ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రతగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన నిధులను సమకూర్చుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నెలలో ఒక రోజున రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు శాసనసభ్యులు గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో భోజనం చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఆలోచనకు అనుగునంగా జిల్లా కలెక్టర్లు, డిఎంహెచ్వోలు సైతం నెలలో ఒక రోజున గురుకుల పాఠశాలలో బస చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంగళవారం డిప్యూటీ సీఎం సందర్శించారు. గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల మృతి నలుగురు విద్యార్థుల అస్వస్థతకు సంబంధించిన కారణాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. తీవ్ర దుక్క సాగరంలో ఉన్న తల్లిదండ్రుల ఆవేదనను చూసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చిన అనంతరం వారితో సమావేశమయ్యారు అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ పెట్టడానికి ముందు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులను తెలుసుకొని విద్యా, వైద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ వార్షిక బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు వివరించారు.హౌ రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా గురుకుల పాఠశాలల పక్క భవనాల నిర్మాణం కోసంహౌ ఈ బడ్జెట్ లో ప్రజా ప్రభుత్వం రూ. 5వేల కోట్లు కేటాయించిందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత పాలకులు గురుకుల పాఠశాలల పక్కా భవనాల నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా అర కొర వసతుల మధ్యన నేడు విద్యార్థులు అనుభవిస్తున్న దుస్థితి అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల పక్క భవనాల నిర్మాణం కొరకు గత ప్రభుత్వం 2015 -16 ఆర్థిక సంవత్సరంలో 197 కోట్ల కేటాయించగా 2016 17 ఆర్థిక సంవత్సరం నాటికి 116 కోట్ల రూపాయలకు కుదించిందన్నారు. 2018-19 సంవత్సరంలోహౌ రూ. 79 కోట్లు, 2019-20 వార్షిక సంవత్సరంలో 70 కోట్లు, 2020-21 వార్షిక సంవత్సరంలో కేవలం 11 కోట్లు, 2021-22 వార్షిక సంవత్సరంలో 9 కోట్లు, 2022-23 వార్షిక సంవత్సరంలో ఏడు కోట్లు, 2023 24 వార్షిక సంవత్సరానికి మూడు కోట్లు మాత్రమే కేటాయించిందని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మానవ వనరులను అభివృద్ధి చేసుకోవాలని ప్రపంచంతో పోటీపడే విద్యను అందించాలని విద్యకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి గొప్ప ఆలోచనతో ముందుకెళ్తున్న తరుణంలో పెద్దాపూర్ లో ఇద్దరు విద్యార్థులను కోల్పోవడం ప్రజా ప్రభుత్వాన్ని తీవ్రంగా కలిచిసి వేసిందని బాధపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో పక్క భవనాల నిర్మాణం కోసం కావలసిన నిధులు, భవనాల నిర్మాణ కావలసిన స్థల సేకరణకు అయ్యే నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లోనే ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు హెల్త్ కార్డ్స్ ఉండేదనీ,హౌ ప్రతి నెల డాక్టర్లు వచ్చి వారి ఆరోగ్యాన్ని చెక్ చేసి కార్డులో రాసే వారని గుర్తు చేశారు. అదేవిధంగాహౌ ప్రభుత్వ హాస్టల్లో నే పారామెడికల్ స్టాఫ్ ఉండేవారని. అ విధానాన్ని తిరిగి తీసుకురావాలని గురుకులాలహౌ సెక్రటరీని ఆదేశించారువిద్యార్థుల డైట్ చార్జీల పెంపునకు కమిటీ వేస్తాంపెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచడానికి త్వరలోనే అధికారులతో కమిటీ వేస్తామని ప్రకటించారు.హౌ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత డైట్ చార్జీలను పెంచుతామని వెల్లడించారు. గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నేలపైన పడుకోవడానికి వీలులేదని కచ్చితంగా మంచం, బెడ్, బెడ్ షీట్ ను ప్రభుత్వ సమకూర్చుతుందని ఇందుకోసం ప్రతిపాదనలు పంపితే నిధులు విడుదల చేస్తామని గురుకులాల సెక్రటరీ రమణ కుమార్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గురుకులంలో అత్యవసర ఔషధాలు, పారా మెడికల్ స్టాఫ్, కుక్కకాటు, పాముకాటుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గురుకులాల సెక్రెటరీని ఆదేశించారు.హౌ శుచి, శుభ్రత పాటిస్తూ నాణ్యత గల ఆహారాన్ని అందించాలని సూచించారు. ప్రతి గురుకుల పాఠశాలలో టాయిలెట్స్, బాత్రూమ్స్ విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.హౌ సమృద్ధిగా నీరు,హౌ విద్యుత్తు, గురుకుల పాఠశాలకు కావలసిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఈజీఎస్ పనుల కింద గురుకుల పాఠశాలలో చెత్తా, చెదారం పిచ్చి మొక్కలు తొలగించి, పండ్లు, ఔషధ మొక్కలు నాటించాలని చెప్పారు. గురుకులాల్లో పనిచేసే వార్డెన్స్, టీచర్స్, పారామెడికల్ సిబ్బంది రాత్రి సమయాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండాలనిహౌ ఆదేశించారు. పెద్దాపూర్ పాఠశాలకు 50 లక్షలు మంజూరుపెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో నీటి కుంటలు, చెత్తాచెదారం లేకుండాహౌ అభివృద్ధి చేయడానికి, టాయిలెట్స్ నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలు కల్పించడానికిహౌ రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 50 లక్షలు మంజూరు చేశామన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగాహౌ డార్మీటరీ, డైనింగ్ హాల్స్, భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించిన వెంటనే ఒక్కరోజు ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 12 ఎకరాలు ఉన్న పెద్దాపూర్ పాఠశాలలో భవన నిర్మాణం కోసం 2020-21 వార్షిక సంవత్సరంలో నిధులు మంజూరు చేసి విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ అర్ధాంతరంగా పనులను ఆపి వేసినట్లు అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసిన వెంటనే ఆ నిధులు మా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని, నీటి కుంటలు చెత్తాచెదారం లేకుండా చూడాలని కలెక్టర్ ను ఆదేశించినట్లు చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండమృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకుహౌ ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా తో పాటు గురుకుల సొసైటీలో వారి విద్యా అర్హతకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్టు చెప్పారు. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దాని ఆధారంగా విచారణ ఉంటుందన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net